


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 04 నవంబర్ 2025

పేజీలు - 08





2021 జూన్‌లో వైయస్.జగన్ సారథ్యంలోని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఈ మార్గంలో వేరే ఎలైన్మెంట్‌ను సూచించింది. దాని ప్రకారం ముద్దనూరు-పులివెందుల-ముదిగుబ్బ - శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం (105 కి.మీ.) మధ్య కొత్త లైన్ నిర్మించాలని కోరింది. దీంతో సమస్య ప్రారంభమైంది.

# ఆ.. రైల్వేలైన్‌కు బ్రేక్!

## కడప -బెంగుళూరును పక్కనపెట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు?



గత ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరించి రాష్ట్ర వాటాను విడుదల చేయకపోవడంతోనే కడప-మదనపల్లి-బెంగుళూరు రైల్వేలైన్ పనులు ఆగిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ఈ లైన్ పనులు పునర్‌ప్రారంభించాలి.

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

అనుకున్నంతా అయింది. కడప- బెంగుళూరు రైల్వేలైన్‌కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మంగళం పాడుతున్నాయి. ఇప్పటికే పనులు ప్రారంభించి 21 కిలోమీటర్ల రైల్వేలైన్ పూర్తి చేసిన ఈ ప్రాజెక్టు గురించి ఏమాత్రం పట్టించుకోవటం లేదు. ఇప్పటికే ఖర్చు చేసిన రూ.358 కోట్లు వృథాగా పట్టాలపాలైంది. గత వైసీపీ ప్రభుత్వ ద్వంద విధానం వల్లే ఈ పరిస్థితి తలెత్తింది. రాష్ట్ర ప్రభుత్వ వాటా సకాలంలో విడుదల చేయకపోగా, ప్రత్యామ్నాయ మార్గం చూపుతూ కేంద్రానికి వైసీపీ అధినేత జగన్ అప్పట్లో సీఎం హెూదాలో లేఖ రాయడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ముద్దనూరు-పులివెందుల- ముదిగుబ్బ- శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం రైల్వేలైన్‌ను జగన్ తెరమీదకు తెచ్చి ఈ ప్రాజెక్టును మంజూరు చేయాలని కోరారు. దీంతో కేంద్రం కూడా ఈ లైన్‌కు ఇటీవల ఆమోదం తెలిపింది. రూ.2,505.89 కోట్లు ఖర్చు చేసి 105.31 కి.మీ నూతన లైన్‌ను ఏర్పాటు చేసేందుకు రైల్వే బోర్డు నిర్ణయించింది. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టులపై ఎంపీలు, రైల్వే అధికారులతో సమీక్షించారు. ఇందులో కడప - బెంగుళూర ప్రస్తావనే లేదు. దీంతో ఈ లైన్‌పై రాష్ట్ర ప్రభుత్వం యూటర్న్ తీసుకున్నట్లే కనిపిస్తోంది.

2 పేజీలో

- ముద్దనూరు - సత్యసాయి రైల్వేలైన్‌కు రైల్వేబోర్డు ఆమోదం
- 105.31 కి.మీ. నూతన లైన్‌కు రూ.2,505.89 కోట్ల అంచనా
- ఇప్పటికే కడప-పెండ్లిమర్రి సెక్షన్‌కు రూ.358 కోట్లు ఖర్చు
- ఆ నిధులన్ని వృథా ఖర్చేనా?
- గత ప్రభుత్వ ధ్వంద ప్రమాణాలే కారణమా?..

## హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

ప్రజా దర్బార్‌లో ఎంపీ అవినాష్ రెడ్డి 8లో



## అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి 2లో

## ప్రొద్దుటూరు అభివృద్ధే ధ్యేయం

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు అభివృద్ధే తమ ధ్యేయమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని పరిధిలోని 16వ వార్డ్ నందు ఐడియల్ స్కూల్ వద్ద 35 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా రాయల్ ఫంక్షన్ హాల్ వద్ద రూ.30 లక్షల వ్యయంతో రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముక్తియార్, మున్నా, మున్సిపల్ డిఈ రాజేష్, రాయల్ గౌస్, అన్సర్, ఖలీల్, మాజీ కౌన్సిలర్ సూర్యనారాయణ రెడ్డి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఖలీల్, రవి, చైతన్య, జనసేన జిలాన్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## డిసెంబర్ నాటికి స్మార్ట్ కిచెన్లు అందుబాటులోకి..!

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**జిల్లాలో నూతనంగా 33 స్మార్ట్ కిచెన్ షెడ్‌లు**

**ఇప్పటికే 23 షెడ్ల నిర్మాణాలు పూర్తి**



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలైన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి డిసెంబర్ నాటికి అన్ని మండలాల్లో అమలులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యూనిక్‌గా ఏర్పాటు కానున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ భవన నిర్మాణాల పురోగతిపై అన్ని డివిజన్ల ఆర్డీవోలు, సంబంధిత అధికారులతో వీసీ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు చేపట్టామని, ఇప్పటికే జిల్లాలో కడప నగరంలో స్మార్ట్ కిచెన్

..మిగతా 2పేజీలో

## వైభవంగా ముగిసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి ఉత్సవాలు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానం రచించిన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి మహోత్సవాలు ప్రసాదం వినియోగంతో ముగిసినట్లు మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు. సోమవారం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మండల పూజలు విశేష హెూమాలు శాంతి హెూమం పూర్ణాహుతి నిర్వహించారు. గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 2లో

## డిసెంబర్ నాటికి స్మార్ట్ కిచెన్ అందుబాటులోకి..!

(మొదటి పేజీ తరువాయి)

మరియు సికె దిన్నె స్మార్ట్ కిచెన్ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని.. మరింత శుచిగా, రుచికరంగా, తాజాగా విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ఈ స్మార్ట్ కిచెన్లు రాష్ట్రానికి ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. ఇదే స్ఫూర్తితోనే జిల్లాలో నూతనంగా 33 స్మార్ట్ కిచెన్ షెడ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు.. అందులో ఇప్పటికే 23 స్మార్ట్ కిచెన్ల నిర్మాణ పనులు ప్రారంభం అయి వివిధ దశల్లో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. మిగిలిన 10 స్మార్ట్ కిచెన్ల షెడ్ల నిర్మాణ పనులను కూడా రెండు రోజుల్లో ప్రారంభించాలన్నారు. ఇందులో స్థల కేటాయింపు, ఇసుక, కంకర సంబంధించి సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్మార్ట్ కిచెన్ లో ఏర్పాటు చేసే.. పరికరాల కోసం టెండర్, కొనుగోలు మొదలైన అంశాలపై సమీక్షించారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంను పాఠశాలల్లో వంద శాతం మంది విద్యార్థులు తింటున్నారా? లేదా? అందులో నాణ్యత విషయమై వారి తల్లితండ్రుల నుండి ర్యాండంగా అభిప్రాయాలను కూడా సేకరించాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా స్మార్ట్ ఫార్మింగ్ ఏర్పాటుకు ఆయా మండలాల్లో సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. కూరగాయల తోటల పెంపకం, కొనుగోలు సంబందిత అంశాలపై ఎపి సీఎన్ఎఫ్, డీఆర్డీఏ అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ హజరతయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఇఓ శంషుద్దిన్, స్మార్ట్ కిచెన్ల పర్యవేక్షకులు జోయల్ విజయకుమార్, నేచురల్ ఫార్మింగ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, డ్వామా పీడి ఆదిశేషారెడ్డి, పీఆర్ ఎస్ఈ మద్దన్న, హౌసింగ్ పీడి రాజరత్నం, సమగ్ర శిక్ష ఏపిసి నిత్యానంద రాజు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వినియోగం నిర్వహించారు.అలాగే సాయంత్రం కార్తీక సహస్ర దీపార్చన, ఆదివారం రాత్రి శ్రీ గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పూర్వపు మఠాధిపతి జేష్ఠ కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి వారి ధర్మపత్ని ఉమాదేవి దంపతులు పాల్గొని కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అలాగే మిగిలిన కుమారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మఠం సిద్ధాంతాలు , మహిళలు పాల్గొన్నారు.

## నేటినుండి ముద్దనూరు మండలంలో గ్రామసభలు

### వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి




ముద్దనూరు మేజర్ న్యూస్: నేటి నుండి ముద్దనూరు మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి సంబంధించిన గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలం లోని ఆయా గ్రామాల్లో వారంలోని ప్రతి మంగళవారం, ,బుధవారం రోజులలో రెండు రోజుల పాటు రబీ సీజన్ కు సంబంధించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం ను ఇచ్చిన షెడ్యూలు ప్రకారం నిర్వహిస్తున్నట్లు వివరించారు .ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతు సోదరులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. రైతులు ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొని నూతన పద్ధతుల గురించి అవగాహన పొంది, అలాగే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి ఎక్కువ ఆదాయం పొందేటట్లు తీర్చి దిద్దడమే పొలం పిలుస్తోంది కార్యక్రమం యొక్క ముఖ్య ఉదేశ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో విత్తన శుద్ధి ప్రాముఖ్యత, కొత్త వంగడాల గురించి చర్చించుట,రసాయనిక వ్యవసాయ పద్దతులను తగ్గించి,సేంద్రియ వ్యవసాయం పద్దతులను అనుసరించటం,జీవ నియంత్రణ పద్దతుల గురించి అవగాహన కల్పించడం,పకృతి వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించుట,సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యత గురించి తెలియచేయటం,వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించడం అలాగే డ్రోన్ టెక్నాలజీ గురించి వివరించడం, మొదలగు అంశాల గురించి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులతో చర్చించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా నేడు ఉప్పలూరు, మాధన్నగారిల్లె గ్రామాల్లో కార్యక్రమం జరుగును అని తెలిపారు. రైతులు సద్వినియోగించుకోవాలని కోరారు.

# ఆ.. రైల్వేలైన్‌కు బ్రేక్!

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వివిధ మార్గాల్లో కొత్త రైల్వేలైన్ల నిర్మాణం, ప్రస్తుతమున్న లైన్ల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. మొత్తం 12 ప్రాజెక్టులకు సంబంధించి మొత్తం 1,336.60 కి.మీ. మేర రైల్వేలైన్ల నిర్మాణానికి ఆ శాఖ అధికారులు.. రైల్వేబోర్డుకు ప్రతిపాదనలు పంపారు. వీటికి రూ.32,982 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేశారు. ఇందులో కడప జిల్లాకు అనుబంధంగా గత ప్రభుత్వం ప్రతిపాదించిన ముద్దనూరు-పులివెందుల-ముదిగుబ్బ-శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం 105.31 కి.మీ. రైల్వేలైన్‌కు ఆమోదం లభించింది. రూ.2,505.89 కోట్ల మేర ఖర్చు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సర్వే పూర్తి కావడంతో బోర్డు కూడా ఆమోదించడంతో త్వరలోనే ఈ లైన్ నిర్మాణ పనులపై కసరత్తు మొదలు కానుంది. అంతవరకు బాగానే ఉన్నా ఈలైన్ మంజూరుతో కడప - బెంగుళూరు లైన్‌కు తెరపడినట్లే కనిపిస్తోంది.

వాస్తవానికి కడప-బెంగళూరు (266 కి.మీ.) రైల్వే లైన్ మంజూరైంది. ఈ లైన్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద ఇంకా రూ.1,163 కోట్లు చెల్లించాల్సి ఉంది. రూ.2,706 కోట్ల అంచనాతో చేపట్టిన ఈ లైన్ నిర్మాణ వ్యయాన్ని 50:50 మేర పంచుకోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయి. 2025 మార్చి వరకు రూ.358 కోట్లు ఖర్చయింది. కడప-పెండ్లిమర్రి సెక్షన్ (21 కి.మీ.) వరకు మాత్రమే రైల్వేలైన్ పూర్తయింది. ఇప్పటివరకు ఏపీ ప్రభుత్వం తన వాటా కింద చెల్లించాల్సిన రూ.1,353 కోట్లకుగాను రూ.189.95 కోట్లు డిపాజిట్ చేసింది. ప్రాజెక్టు వేగంగా పూర్తిచేయడానికి మిగిలిన వాటా చెల్లించాలని కేంద్రం పలు పర్యాయాలు కోరినా గత ప్రభుత్వం పెద్దగా స్పందించలేదని తెలుస్తోంది. దానికి తోడు 2021 జూన్‌లో వైయస్.జగన్ సారథ్యంలోని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఈ మార్గంలో వేరే ఎలైన్మెంట్‌ను సూచించింది. దాని ప్రకారం ముద్దనూరు-పులివెందుల-ముదిగుబ్బ - శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం (105 కి.మీ.) మధ్య కొత్త లైన్ నిర్మించాలని కోరింది. దీంతో సమస్య ప్రారంభమైంది. అయితే రాష్ట్ర ప్రభుత్వ కోరిక మేరకు రైల్వే అధికారులు దీనిపై పూర్తి స్థాయి సర్వే చేసి ప్రస్తుతం బోర్డుకు సమర్పించారు. 105.31 కి.మీ ఈ లైన్‌కు రూ.2,505.89 కోట్లు ఖర్చు అవుతుందని డీపీఆర్ రూపొందించి బోర్డుకు సమర్పించారు. ఇటీవల రైల్వేబోర్డు ఆమోదించింది. కడప జిల్లాకు సంబంధించి ముద్దనూరు-పులివెందుల-ముదిగుబ్బ-శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం 105.31 కి.మీ. రైల్వేలైన్‌ను ఆమోదిస్తూ, రూ.2,505.89 కోట్ల మేర ఖర్చు చేయనున్నట్లు బోర్డు స్పష్టం చేసింది.

**ఇప్పటికే కడప-పెండ్లిమర్రి సెక్షన్‌కు రూ.358 కోట్లు ఖర్చు..**

కడప-మదనపల్లి- బెంగుళూరు రైల్వే మార్గం అటకెక్కినట్లేనని స్పష్టంగా తెలుస్తోంది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించిన రైల్వే ప్రాజెక్టుల సమస్యలో కూడా దీన్ని పరిగణలోకి తీసుకోలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో చేపడుతున్న అన్ని ప్రాజెక్టులకు రాష్ట్ర వాటా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేరుపేరునా చెప్పిన ముఖ్యమంత్రి కడప - బెంగుళూరు ఊసెత్తలేదు. కేంద్రం కూడా ముద్దనూరు-పులివెందుల-ముదిగుబ్బ పనులు ప్రారంభిస్తామని చెబుతోంది తప్ప ప్రస్తుత ప్రాజెక్టుపై ఎటువంటి నిర్ణయం తీసుకున్నారో చెప్పడం లేదు. ఇప్పటికే మొదటి దశలో రూ.358 కోట్లు ఖర్చు చేసి 21.8 కి.మీటర్ల కడప-పెండ్లిమర్రి వరకు పట్టాలు వేసి స్టేషన్‌ను నిర్మాంచారు. 311.84 ఎకరాలు భూమిని సేకరించారు. 54 చిన్నబ్రిడ్జిలు, ఆరుపెద్ద బ్రిడ్జిల నిర్మాణం చేపట్టారు. నిర్మాణం కోసం రూ.199.2కోట్లు వెచ్చించారు. కాగా, రెండోదశలో పెండ్లిమర్రి-రాయచోటి టు వాల్మీకిపురం వరకు లైన్ చేపట్టాల్సి ఉంది. మూడవదశలో మదనపల్లె రోడ్డు టు మదగట్ట (ఆంధ్రప్రదేశ్ సరిహద్దు), మదగట్ట-ముల్బాగల్ (కర్నాటక రాష్ట్రం సరిహద్దు) లైను పూర్తి చేయాలనుకుంటున్నారు. 4వదశలో ముల్బాగల్ టు కోలార్ వరకు నిర్మాణం చేపట్టేలా రూపకల్పన చేసి ప్రణాళికలు రూపొందించారు. కానీ ప్రస్తుతం ఈ ప్రాజెక్టు ఆగిపోయిందనే భావించారు. అయితే ఇంత జరుగుతున్నా జిల్లాకు చెందిన అధికార, ప్రతిపక్షపార్టీల నేతలు నోరు మెదపడం లేదు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి మాత్రమే దీనిపై స్పందిస్తున్నారు. కడప-మదనపల్లి- బెంగుళూరు రైల్వేలైన్ పనులు కొనసాగించాలని కోరుతున్నారు. జిల్లాకు జరుగుతున్న అన్యాయాన్ని తులసిరెడ్డి ప్రశ్నిస్తున్నారు.

**కడప-మదనపల్లి- బెంగుళూరు లైన్ కొనసాగించాలి..**

గత ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరించి రాష్ట్ర వాటాను విడుదల చేయకపోవడంతోనే కడప-మదనపల్లి- బెంగుళూరు రైల్వేలైన్ పనులు ఆగిపోయాయి. మొదటి దశ పనులు కడప- పెండ్లిమర్రి వరకు 21 కి.మీటర్ల మేర ట్రాక్ పూర్తయింది. ఇక రెండవ దశ పనులు పెండ్లిమర్రి-రాయచోటి టు వాల్మీకిపురం వరకు లైన్ చేపట్టాల్సి ఉంది. కానీ పనులు నిలిచిపోయాయి. ఈ పనులు వెంటనే చేపట్టాలి. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై చర్చించారు. కానీ అందులో ఈ లైన్ గురించి ప్రస్తావించలేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ఈ లైన్ పనులు పునర్‌ప్రారంభించాలి. తద్వారా రాయచోటి, మదనపల్లి ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

**- ఎన్.తులసిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి**

# ఆధారాలు లేకున్నా జోగి రమేష్‌ను అరెస్ట్ చేశారు!

**నకిలీ మద్యంపై జోగి హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటి రోజు అరెస్టా...**

**అక్రమ మద్యం నిందితులంతా టిడిపి వారే... కానీ ఆ మరకలను జోగి రమేష్ కు అంటిస్తారా..**

**బీసీ నేత ఎదుగుదలను ఓర్చుకోలేకే జోగి రమేష్ అక్రమ అరెస్ట్**

**ప్రభుత్వ వైఫల్యాలను డైవర్షన్ చేసేందుకే కూటమి కుట్ర**

**తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శులు రెడ్యం, సింగ సాని**




కడప - మేజర్ న్యూస్

ములకలచెరువు అక్రమ మద్యం మాఫియాలో ప్రధాన పాత్రధారులు,సూత్రధారులు తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి, టీడీపీ క్రియాశీల నేతలు అద్దేపల్లి జనార్దన్ రావు, కట్టా సురేంద్ర నాయుడు అయితే... కూటమి అగ్రనేతల అండదండలతో వారు చెప్పినట్లు అద్దెపల్లి జనార్దన్ రావు చిలుక పలుకులు పలికితే, కట్టు కథలు చెబితే ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి అగ్రనేత జోగి రమేష్ ను అరెస్ట్ చేయడం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ నీచ రాజకీయానికి, కుట్ర, కుతంత్రాలకు పరాకాష్ట అని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శులు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, సింగ సాని గురు మోహన్ లు తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు. కడప నగరంలోని వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం రెడ్యం, సింగసాని లు విలేకరులతో మాట్లాడుతూ నకిలీ మద్యం మాఫియా పై సిబిఐతో విచారణ చేయించాలని జోగి రమేష్ హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటి రోజే జోగి రమేష్ ను ఆయన సోదరుడు జోగి రామును ఏ -18, ఏ -19 గా చూపించి అరెస్టు చేయడం ఏమిటి అని ఇది కూటమి సర్కార్ నీచ రాజకీయానికి నిలువెత్తు నిదర్శనమని వారు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అక్రమ మద్యం మాఫియా నిందితులంతా కరుడుగట్టిన టిడిపి నేతలే అయినప్పుడు క్రమశిక్షణ గల వైఎస్ఆర్సిపి నేతగా ఉన్న మాజీ మంత్రి జోగి రమేష్ కు వారి కుటుంబానికి ఎలాంటి వ్యాపార లావాదేవీలు, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి ఒక్కటంటే ఒక్క ఆధారం లేకపోయినా అరెస్టు చేయడం జోగి రమేష్ కుటుంబంపై కూటమినేతలకున్న అసూయాద్వేషాలకు, కుట్రకు ప్రత్యక్ష నిదర్శనమని వారు మండిపడ్డారు. నకిలీ మద్యం మాఫియా కేసులో సంబంధం లేకపోయినా నకిలీ మద్యం మాఫియా మరకలను జోగి రమేష్ కు ఎలాఅంటిస్తారని వారు సూటిగా ప్రశ్నించారు. జోగి రమేష్ ఎలాంటి తప్పు చేయనప్పటికీ, నకిలీ మద్యం కేసుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటలో 9 మంది భక్తులు చనిపోవడం, తుఫాను సహాయ చర్యల్లో ప్రభుత్వం వైఫల్యం చెందడంతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు జోగి రమేష్ ను అరెస్ట్ చేశారని వారు స్పష్టం చేశారు. బీసీ బిడ్డ జోగి రమేష్ ఎదుగుదలను ఓర్చుకోలేక కూటమి నేతలు కుట్రపన్ని ఆధారాలు లేని కేసులో అక్రమంగా అరెస్టు చేయించారన్నారు.ఆధారాలు లేని అక్రమ కేసులో కొంపలు మునిగినట్లు తెల్లవారుజామున 4.30 గంటలకే జోగి రమేష్ ను అరెస్ట్ చేయడం ఏమిటని వారు నిలదీశారు. ఇలాంటి అక్రమ అరెస్టులతో వైఎస్ఆర్సిపి నేతలను భయభ్రాంతులను చేయాలనుకుంటే కూటమి ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని వారు తీవ్రంగా హెచ్చరించారు. అక్రమ మద్యంపై కూటమి ప్రభుత్వం వేసిన సిట్ తో ఏమీ కాదని తెలిసి, ఒకవేళ కోర్టు తీర్పుతో సిబిఐ విచారణ వేస్తే తమ బండారం బయటపడుతుందని తెల్లవారుజామునే జోగి రమేష్ ను అరెస్ట్ చేశారని వారు తెలిపారు. ఇలాంటి అక్రమ కేసులతో కూటమి ప్రభుత్వం ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో జగన్ కు ఎదురు ఉండదని రెడ్యం, సింగ సాని లు స్పష్టంగా తెలిపారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ సిగ్గు చేటు

## టి.వెలమవారిపల్లిలో సంతకాల సేకరణ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** గత వైకాపా ప్రభుత్వంలో ఏర్పాటైనా మెడికల్ కాలేజీలను టిడిపి కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు జీఓ 590 ని జారీ చేయడం సిగ్గుచేటని జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి అన్నారు. సోమవారం టి.వెలమవారిపల్లిలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల నుంచి సంతకాల సేకరణ నిర్వ హించారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా సంతకాలు చేశారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా గత వైకాపా పాలన చేసిందని, కానీ అందుకు విరుద్ధం గా కూటమి పాలన కొనసాగుతుందని జడ్పీటీసీ తెలిపారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు నాణ్యమైన వైద్య విద్య, వైద్యాన్ని అందించేందుకు రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే, వీటిని ప్రైవేట్ పరం చేయాల నుకోవడం కూటమి ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రుద్ర భాస్కర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, దస్తగిరి, గజ్జల బాబు, గంగాధర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వై.వీ,యూలో అతిథి ఫ్యాకల్టీ పోస్టు కోసం వాక్-ఇన్ ఇంటర్వ్యూ

**వై.వి.యూ, పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగి వేమన యూనివర్సిటీ కళాశాల బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్ విభాగానికి గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కోసం ఈ నెల 6వ తేదీ ఉదయం 10 గంటలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రధానాచార్యులు ప్రొ టి.శ్రీనివాస్ తెలిపారు. అభ్యర్థులు బయోఇన్ఫర్మేటిక్స్ / బయోటెక్నాలజీ అండ్ బయోఇన్ఫర్మేటిక్స్ / ఎంటెక్ బయోఇన్ఫర్మేటిక్స్‌లో 5 సంవత్సరాల ఎం.ఎస్సీ, బయోఇన్ఫర్మేటిక్స్ నెట్/ సెట్/ పీహెచ్డీ అర్హత కలిగి ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థుల బయో-డేటా, సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లు అలానే సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీల సెట్‌తో నేరుగా వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. ఇంటర్వ్యూలు సర్ సి.వి రామన్ సైన్స్ కాంప్లెక్స్ లోని బయో టెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్ శాఖలో ఉంటాయన్నారు. వివరాల కోసం www.yvu.edu.inని సందర్శించాలని సూచించారు.

# ముస్లిం ఐక్యవేదిక కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, ప్రధాన కార్యదర్శిగా బాబు,చాంద్ బాషా.



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ముస్లిం ఐక్యవేదిక రాష్ట్రకార్మిక సంఘం అధ్యక్షుడు ఇమామ్ భాష ఆదేశాల మేరకు రాష్ట్రజ కమిటీ కడప జిల్లా కార్యదర్శిగా చెటురు బాబును జిల్లా ప్రధాన కార్యదర్శిగా జండా చాంద్ భాషాను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ముస్లిం ఐక్యవేదిక కార్మిక సంఘంలో స్థానం కల్పించినందుకు ముస్లిం ఐక్యవేదిక అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# మురారి చింతల గ్రామంలో మూడు నెలల నుండి రేషన్ పంపిణీలో అవకతవకలు



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని మురారి చింతల గ్రామంలో మూడు నెలల నుండి రేషన్ పంపిణీ జరగలేదని ఆ గ్రామస్తులు వాపోతున్నారు. రేషన్ డీలర్లు మాట్లాడుతూ సర్వర్ ఈపాస్ మిషన్ పనిచేయలేదు అంటున్న డీలర్లు మురారి చింతల గ్రామస్తులు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ, బీసీ, కులాలవారు మాకు తినేకి బియ్యం లేవంటున్న గ్రామస్తులు ఇప్పటికీ మూడు నెలల నుండి ఈపాస్ మిషన్ పనిచేయలేదు అంటూ మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు రేషన్ మాకు ఇవ్వలేదు అంటున్న గ్రామస్తులు మూడు నెలల నుండి రేషన్ ఇవ్వక పోవడంతో ఒక్కసారిగా ఆ గ్రామస్తులు వందలాదిమంది రేషన్ షాప్ షాపు వద్దకు రావడంతో రేషన్ డీలర్ల పై ఆ గ్రామస్తులు వాదులాటకు దిగారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈనెల రేషన్ ఆ గ్రామంలో సజావుగా రేషన్ పంపిణీ జరగాలని ఆ గ్రామస్తులు అధికారులకు విన్నవిస్తున్నారు.

# ఆలయాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప జిల్లాలోని ప్రముఖ ఆలయాల వద్ద కార్తీక సోమవారం నేపథ్యంలో జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకునే దేవాలయాలైన ఖాజీపేట పరిధిలోని నాగనాథేశ్వర స్వామి ఆలయం, మైలవరం పరిధిలోని అగస్తేశ్వర స్వామి ఆలయం, పులివెందుల పరిధిలోని నామాలగుండు సిద్దేశ్వర స్వామి ఆలయం, జమ్మలమడుగు పరిధిలోని కన్నెతీర్థం ఆలయాల వద్ద ఎలాంటి ఘటనలకు తావు లేకుండా ఆలయ కమిటీ నిర్వాహకులతో మాట్లాడి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. క్యూ లైన్లు సజావుగా సాగేలా మైక్ అనౌన్సుమెంట్ ద్వారా, మెగా ఫోన్స్‌తో ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేసేలా ఏర్పాట్లు చేశారు. పటిష్టమైన బారికేడింగ్ ఉండేలా తగిన చర్యలు తీసుకున్నారు. ఇతర శాఖలైన దేవాదాయ, విద్యుత్, పంచాయతీ, పురపాలక అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోలీస్ అధికారులు విధులు నిర్వర్తించారు. ఆలయాల్లో సి.సి కెమెరాల ద్వారా నిఘా ఉంచారు. చైన్ స్నాచింగ్, జేబు దొంగతనాలు జరగకుండా క్రైమ్ పార్టీ బృందాలను రంగంలోకి దించారు. వేకువ ఝూమున వెళ్లే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నైట్ బీట్లను, బ్లూ కోల్ట్స్, రక్షక్ బృందాలను అప్రమత్తం చేశారు. ఆలయాల వద్ద ఉదయం, సాయంత్రం అత్యాధునిక డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఉంచారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది సురక్షితంగా దర్శనం చేయించారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్.పి ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేశారు.

# సంతకాలు కావు అవి రాష్ట్ర ప్రజల గుండెచప్పుడు

## కోటి సంతకాల ఉద్యమంతో కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి

## వైసీపీ జిల్లా సెక్రటరీ పీవీ రాఘవరెడ్డి



ఖాజీపేట, మేజర్‌న్యూస్: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల ఉద్యమంతో కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని వైసీపీజిల్లా సెక్రటరీ పివి రాఘవరెడ్డి అన్నారు. వైసీపీ అధినేత వైయస్ జగన్,కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిల ఆదేశాల మేరకు కోటీ సంతకాల సేకరణ కార్యక్రమం పత్తూరు గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగావారు మండల వైసిపి నాయకులు మాట్లాడుతూ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందన్నారు. పేదలకు అందాల్సిన వైద్యాన్ని అందని ద్రాక్షలా మార్చేందుకు చంద్రబాబు కుట్రపన్నారన్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రజలే స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ హయాంలో నిర్మించిన వైద్య కళాశాలలను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం పేరిట నీరుగారిచ్చేందుకు చంద్రబాబు దుస్సాహసానికి వడిగట్టారని మండిపడ్డారు. ఇప్పటికైనా చంద్రబాబు వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహ రించుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సుంకేసుల కొండారెడ్డి, కొనకల్ల ఓబులేసు నాయుడు, ముత్తూరు వెంకటసుబ్బయ్య, సుజన్, రమణ, కూనవారిపల్లి సర్పంచ్ భూమన సుబ్బారెడ్డి,చెంద్రాయుడు మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోరుమామిళ్ల డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. పట్టణంలో సోమవారం ప్రైవేటు డాక్టర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. అనంతరం డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఆహారపు అలవాట్లలో తగిన జాగ్రత్తలు తీసుకొని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే అన్ని ఆసుపత్రులలో నెలకొన్న అనేక సమస్యలపై చర్చించడం జరిగింద అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు షెనాయ్,రాజేశ్వరి, బాలకృష్ణరెడ్డి, రమణారెడ్డి, జనార్ధన్, మృదుల,సృజన లు పాల్గొన్నారు.

# 32 వార్డులోమెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ

## వార్డు కౌన్సిలర్ బండి చెన్నయ్య



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని32 వార్డులో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూకోటి సంత కాల సేకరణ కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ బండి చెన్నయ్య ఆధ్వర్యంలో సోమవారం 32వార్డు పరిధిలోని సురేంద్ర నగర్ ప్రజలకు వివరిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వము కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, "బద్వేల్ ఎమ్మెల్యే సుధా సూచన మేరకు కౌన్సిలర్ బండి చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. సందర్భంగా కౌన్సిలర్ బండి చెన్నయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యపరంగా వర ప్రసాదిని అయిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రకారం కార్పొరేట్ శక్తులకు అప్ప చెప్పడంలో అంతర్యమేమిటి అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినాక మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న అక్కసును పేద ప్రజల పట్ల వివక్ష చూపిస్తూ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం దుర్మార్గమన్నారు. అనంతరం వార్డు ప్రజలచే ప్రైవేటీకరణను చేయకూడదని కోటి సార్ధకాల కార్యక్రమంలో భాగంగా వారిచే సంతకాలను చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బిజివేముల లక్ష్మిరెడ్డి, రామచంద్రయ్య, పోలిరెడ్డి, ఈగ రవీంద్రనాథ్ రెడ్డి, పంగా రవి, పసుపుల ప్రసాద్, చిన్న, వెంకటరమణ, బాలస్వామి, రవి, ఓబులయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వెల్లాల భీమలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వెల్లాలశ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయం ఆవరణంలోని శ్రీ భీమలింగేశ్వర స్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారువరసిద్ధి వినాయక వీరభద్రస్వామి శ్రీ భీమ లింగేశ్వర స్వామి పార్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు ఆలయ అర్చకులు చలపతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ప్రక్కనే ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహా స్వామికివిశేష పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తునమహిళల భక్తులు తరలివచ్చారు పార్వతీ దేవి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు అనంతరం ఆలయం ఆవరణంలో ధ్వజ స్తంభంపై ఆకాశదీపాన్ని వెలగించారు కార్తీకమాసం మొదలుకొని చివరి వరకు ఆకాశ దీపాన్ని ప్రతిరోజు వెలిగించడం విశేషం ఆర్కటవేముల, సోమాపురం గ్రామంలోని పురాతన శివాలయాలు టంగుటూరులోని సోమేశ్వర స్వామి రాజుపాళెంలోని శివాలయం వెంగళాయపల్లె మడువంక శివాలయం గోపాయపల్లె నూతన శ్రీరామేశ్వరస్వామికి కార్తీకమాస పూజలు ఘనంగా జరిగాయి.

# మారు మ్రోగిన శివాలయాలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కార్తీకమాస రెండవ సోమవారం పురస్కరించుకొని మండలంలోని శివాలయాలు శంభో శివ శంభో శివనామ స్మరణలతో మారు మ్రోగాయి. శివాలయాలు భక్తులతో కళకళలాడాయి. మండలంలోని పాత దువ్వూరులోని భీమ లింగేశ్వర ఆలయంలో, కానగూడూరు, ఇడమడక, పెద్ద జొన్నవరం, నీలాపురం సమీపంలోని కొండ్రాయుడు ఈశ్వర స్వామి,గుడిపాడు, చింతకుంట, పుల్లారెడ్డి పేట, గొల్లపల్లె, గోపులాపురం క్రాస్ రోడ్డు వద్ద గల గుండాల ఈశ్వరుడు దేవాలయం నందుగల శివాలయాల యందు సోమవారం తెల్లవారుజాము నండి స్వామివారికి అర్చనలు అభిషేకాలతో పాటు, ప్రత్యేక పుష్పాలంకరణ గావించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు స్వామి వారి దర్శనం గావించారు. సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించమని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు నల్లమల్ల అడవుల్లోని మల్లె ముండేశ్వరుడు, కాజీపేట దగ్గర నాగేశ్వర కొరకు, నంద్యాల జిల్లా మహానందికి, శ్రీశైలం, పెండ్లిమర్రి మండలంలోని పోలతల శివాలయమునకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పలు శివాలయాల యందు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే రాత్రికి హరి భజన, కోలాటం నిర్వహించారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేట్ పరం దుర్మార్గం

**- వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి**

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలనుకోవడం దుర్మార్గం అని వైఎస్ఆర్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి అన్నారు. సోమవారం వైసిపి తలపెట్టిన సంతకాల సేకరణలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ప్రజల వద్దకు వెళ్లి టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు జీఓ 590 ని జారీ చేసి, వీటిని ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు అప్ప గించేందుకు పన్నాగం శోచనీయం అని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సంతకాల సేకరణ చేశారు. ప్రజలందరూ ముక్త కంఠంతో స్వచ్ఛందగా ముందుకొచ్చి సిఎం చంద్రబాబు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నట్లు వివరించారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన దూరపాలోచనతో రాష్ట్రంలోని పేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన వైద్య విద్యను అందించేందుకు కృషి చేశారని, కానీ కూటమి ప్రభుత్వం దీనికి వ్యతిరేకంగా పాలన చేస్తున్నట్లు ధ్వజమెత్తారు. ప్రైవేట్ పరం చేయడం ద్వారా పేద విద్యార్థులకు, పేద ప్రజలకు వైద్య విద్య, ఉచిత వైద్యం దూరమయ్యే అవకాశం ఎంతైనా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం తెచ్చిన 590 జీఓని వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో జడ్పీటిసి ఎమ్.రవికుమార్ రెడ్డి, కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, రాష్ట్రనేత రాచినేని వేణుగోపాల్, సీనియర్ నేత రామ చంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, బలిజ సంఘం గౌరవాధ్యక్షులు కొత్తూరు రెడ్డయ్య, డా.రంగయ్య, అధ్యక్షులు కుళా యప్ప, చంద్రశేఖర్, ప్రచార కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, మణి గోపాల్ రెడ్డి, రామాంజనేయరెడ్డి, షేక్షావలి, హబిబుల్లా, రాజ్ కుమార్, గణేష్, కమతం రాజా, అంజి, జయరాం, ముత్యాల బాబు, చిలకల ప్రసాద్ పాల్గొన్నారు.

## శ్రీ గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం, గల్లావాండ్లపల్లె గ్రామ సమీపంలో కార్తీక సోమవారం రోజున శ్రీ గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెద్యం వెంకట సుబ్బారెడ్డి ఆయన సతీమణి రెద్యం లక్ష్మీప్రసన్నలు పాల్గొన్నారు. అనంతరం అక్కడే వెలసిన శ్రీ శివాలయంలో శివునికి జరిగే అభిషేకం, అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆలయ పూజారులు రెద్యం దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముడమాల నరసింహారెడ్డి, వైఎస్ఆర్సిపి మైదుకూరు అధ్యక్షుడు గల్లా నరసింహారెడ్డి, దాంఖాన్ పల్లె సర్పంచ్ బండి మల్లేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు రెద్యం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ పి విధానాన్ని విరమించుకోవాలి

**- కాంగ్రెస్ ఇంఛార్జి ధ్రువకుమార్ రెడ్డి**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** టిడిపి కూటమి ప్రభుత్వం ట్రిపుల్ పి విధానాన్ని విరమించు కోవాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ ధ్రువకుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెడికల్ కాలేజీల నిర్వహణ ప్రభుత్వ రంగంలోనే నిర్వహించాలని, ప్రైవేట్ పరం చేస్తే ఊరుకునేది లేదన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. మంత్రివర్గం తీసుకున్న ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం(ట్రిపుల్ పి) నిర్ణయం వల్ల పేదల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసే స్థితి ఏర్పడుతుందన్నారు. గత వైకాపా ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలను చేపట్టిందని, దీంట్లో ఐదు పూర్తి అయ్యాయని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం కేవలం రాజకీయ కక్ష సాధింపు ధోరణితో పులివెందుల మెడికల్ కాలేజీకి కేటాయించిన 50 ఎంబిబిఎస్ సీట్లు వద్దని సిఎం చంద్రబాబు నేషనల్ మెడికల్ కమిషన్ కీ లేఖ రాశారని ఆరోపించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తే కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తోందని, ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉప సంహరించు కోవాలని కోరారు.

## పేదలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు

**- మహిళలను మోసగించిన కూటమి ప్రభుత్వం**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** గడిచిన పదిహేడు నెలల్లో పేదలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని కూటమి ప్రభుత్వంపై ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి మండిపడ్డారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ మనిషి కనీస అవసరాలని గుర్తించి అప్పటి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారన్నారు. అందులో ఇళ్ల నిర్మాణానికి ప్రాముఖ్యత కల్పించారన్నారు. ఆ స్ఫూర్తితో 2004-14 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు దాదాపు 60 లక్షల ఇళ్లను నిర్మించిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం పేదలకు ఒక ఇల్లు కూడా నిర్మించక పోవడం శోచనీయం అన్నారు. పట్టణ, గ్రామాల్లో స్థలాన్ని మంజూరు చేసి, పక్కా ఇళ్ల నిర్మాణాలు చేస్తామని మేనిఫెస్టోలో కూటమి చెప్పిందని, ఇంత వరకు అమలుకు నోచుకోలేదన్నారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు రూ. 3 నుంచి రూ. 10 లక్షల వరకు పెంపు, ప్రత్యేక పథకం ద్వారా పి4 మోడల్ లో మహిళలను ఆర్థిక బలోపేతం చేసేందుకు చర్యలు, అంగన్వాడీ కార్యకర్తలకు సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాచుటీ, ఆశా వర్కర్లకు కనీస వేతనం పెంపు దిశగా చర్యలు తదితర వాటిపై అనేక హామీలు నెరవేరుస్తామని కూటమి పార్టీలు చెప్పినట్లు తెలిపారు. అయితే అమలుకు నోచుకోలేదన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కూటమి ప్రభుత్వం అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## లక్ష్యాన్ని సాధించేందుకు కృషి, నిబద్ధత ముఖ్యం

**- మోటివేషనల్ స్పీకర్ బి. సుబ్రమణ్యం**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** విద్యార్థులు తమ జీవిత లక్ష్యాన్ని సాధించేందుకు కృషి, బాధ్యత, నిబద్ధత ఎంతో ముఖ్యమని మోటివేషనల్ స్పీకర్ బి. సుబ్రమణ్యం వెల్లడించారు. స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సర పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన కఠినశ్రమ, సమయపాలన, ఒక నిర్దేశిత ప్రకారం చదువుకోవాలన్న అంశాలపై ప్రేరేపించారు. సమాజంలోని అజ్ఞానాన్ని తొలగించేందుకు విద్య ఎంతో అవసరమన్నారు. ప్రతిక్షణాన్ని, సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల ప్రతిభ, విద్యా ప్రగతికి మెట్లని, వీటి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆటవస్తువులు వితరణ




**కలసపాడు : మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని కరణం వారి పల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సోమవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో క్యారం బోర్డ్, వాలీబాల్ , స్కిప్పింగ్ బాల్స్, చెస్ వంటి ఆట వస్తువులను వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు మానసిక ఉల్లాసానికి ఆటలు ముఖ్యమన్నారు. చిన్ననాటి నుంచే క్రమశిక్షణ కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు తెలియచేసి చేతి గుడ్డ సంచులను పంపిణీ చేశారు. అనంతరం రామకృష్ణారెడ్డి చేస్తున్న సేవలను అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గానుగపెంట రమణారెడ్డి, ఉపాధ్యాయుడు ఈరి బాలజోజి లు శాలువా, పూలమాలతో సత్కరించారు.

## రిమ్స్ జిజిహెచ్‌లో శానిటేషన్ సూపర్వైజర్ల తొలగింపుపై కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించిన సీఐటీయూ నాయకులు

**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** రిమ్స్ జిజిహెచ్‌లో (గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్) గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ సూపర్వైజర్లను అకారణంగా తొలగించిన పద్మావతి స్వీపింగ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్,నగర అధ్యక్షుడు చంద్రారెడ్డి,నాయకుడు ఉదయ్, మరియు కార్మికులు కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేస్తున్న సూపర్వైజర్లను అకారణంగా తొలగించడం అన్యాయమని క్వాలిఫికేషన్ పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం,కొత్త నియామకాల పేరుతో కాసుల పంటగా మార్చు కోవడం సహించరానిదని పేర్కొన్నారు.కార్మికుల మానసిక ఆవేదనను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో వారు కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ జిజిహెచ్‌లో పనిచేస్తున్న కార్మికులు, సూపర్వైజర్లను ఎవరినీ తొలగించమని అధికారులకు స్పష్టంగా తెలియజేశామని హామీ ఇచ్చారు.సందర్భంగా సీఐటీయూ నాయకులు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.



# పిపిపి విధానంతో ప్రజలను బిచ్చగాళ్లను చేయాలని చూస్తున్న చంద్రబాబు

### పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజీలు ప్రభుత్వ పరంలోనే నడపా లని, ప్రైవేటుపరం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం అయినా విలేకరులతో మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడు మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.ప్రజా ఆరోగ్యాన్ని కార్పొ రేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్న చంద్రబాబు పిపిపి విధానాన్ని కూటమి ప్రభుత్వం విరమించు కోవాలన్నారు. విరమించుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోప్రజా ఉద్య మం తప్పదన్నారు.రాష్ట్రవ్యాప్తంగామెడికల్ కాలేజీని ప్రైవేటుపరం చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలకు సంబంధించి ఏపీ మంత్రివర్గం తీసుకున్న పిపిపి (ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం) నిర్ణ యం పేదల ఆరోగ్యాన్ని గాలికి వదిలేయడమేనని అన్నారు. గత ప్రభు త్వంలో రాష్ట్రంలో దాదాపు 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని మొదలు పెట్టారు. అందులో ఐదు మెడికల్ కాలేజీలు పూర్తయ్యాయన్నారు. ప్రభుత్వం కేవలం రాజకీయ కక్ష సాధింపు ధోరణితో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పులివెందుల మెడికల్ కాలేజీ కి కేటాయించిన 50 ఎంబిబిఎస్ సీట్లు రద్దు చేయమని అక్కడ భవనాలు పూర్తికాలేదు కనీస సౌకర్యాలు లేవు మెడికల్ కాలేజ్ నిర్వహించడం ఏమాత్రం సాధ్యం కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకి లెటర్ రాసి నిలబడలా చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తే కాంగ్రెస్ పార్టీలో ఉద్యమిస్తామన్నారు. ప్రైవేట్ పరం చేయడం వలన ఎంతో మంది విద్యార్థులు నష్టపోతారన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చెసారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### - ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు అధికారి డా.ఓబుల్ రెడ్డి అన్నారు. సోమవారం తంగేడుపల్లిలో ప్రత్యేక శిబిరం ఆరవ రోజు ఉచిత వైద్య సేవలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ స్వర్ణలత ఆరోగ్యం, వాతావరణ పరిస్థితులకీ అనుకూలంగా వచ్చే సిజనల్ వ్యాధులు, వీటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియ జేశారు. అలాగే గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. విద్యా వాలంటీర్లు ప్లాస్టిక్ ద్వారా కలిగే నష్టాలను వివరించారు. అనంతరం రోడ్ల వెంబడి పడి ఉన్న ప్లాస్టిక్ వర్థ్యాలను తొలగిం చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జ్యోతి, లక్ష్మిదేవి, నాగలక్షుమ్మ, ఉపాధ్యాయులు షమీనా బాను, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# నూతన మద్యం షాపులకు దరఖాస్తుల ఆహ్వానం

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా వ్యాప్తంగా ఏడు మద్యం షాపులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కడప ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన మద్యం దుకాణాలు జిల్లాలో జనరల్ కేటగిరికి సిద్ధవటం2, పెండ్లిమర్రి, మైదుకూరు, జమ్మలమడుగు. కేటాయించగా కల్లుగీత కార్మికులకు వీరపునాయన పల్లి, పెద్దముడియం రెండు దుకాణాలు కేటాయించమన్నారు . ఈ దుకాణాలకు ఈనెల 10వ తేదీ సాయంకాలం ఐదు గంటల వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. 12వ తేదీ ఉదయం 8 గంటల నుండి లాటరీ ద్వారా దుకాణాలు కేటా యించడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు.

# మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ పై ప్రజా ఉద్యమానికి విశేష స్పందన

### పేద ప్రజల ఉసురు చంద్రబాబు నాయుడుకు తగులుతుంది - మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి

**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గ సింహాద్రిపురం గ్రామంలోమెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ,వైకాపా నాయకుల ఆధ్వర్యంలో సోమవారంనిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే జరగబోయే నష్టాల గురించి ప్రజలకు వివరించి ప్రజలతో సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్మించిన 17 మెడికల్ కాలేజీ లను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం వెంటనే మానుకోవాలని వారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ప్రజా ఉద్యమం కోసం కోటి సంతకాల సేకరణకు కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేయడం జరుగుతుందని వారన్నారు.కూటమి ప్రభుత్వం అరాచక పాలన, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు. నవంబర్ 11వ తేదీ నిర్వహించబోయే ప్రజా ఉద్యమం ర్యాలీలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో రిషికేశవరెడ్డి, నీలవర్ధన్ రెడ్డి, ఈశ్వరయ్య , రాఘవేంద్ర రెడ్డి,తదితర వైకాపా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం

### - తహసిల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి - ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరి ష్కారం అందించాలని తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి, ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి లు మండల అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరిం చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు.ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ




లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ శివకుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి , ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ,హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

# భావన నగర్లో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కోటి సంతకాల సేకరణ

### ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి - ఎమ్మెల్యే డాక్టర్ సుధ.

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డుభావన నగర్ పరిధిలోసోమవారంప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతి థులుగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ గోవింద రెడ్డి ఎమ్మెల్యే సుధా మాట్లాడుతూ వైఎస్ జగన్ హయాంలో కోవిడ్ తర్వాత ఏడు కళాశాలలు పూర్తి చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలోనే ఐదు మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెచ్చాం. నిర్మాణాలు పూర్తయినా ఎన్నికల కోడ్‌తో రెండు కళాశాలలు అందుబాటులోకి రాలేదుఅని కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారు. ఇది పేదలకు వైద్య విద్యను దూరం చేయడమే.. లక్షల కోట్ల ఆదాయం వచ్చేలా చంద్రబాబు తన బంధువులు, పార్టీ వాళ్లకు కళాశాలలను హస్తగతం చేయడానికి కుట్ర చేస్తున్నారు. కూటమి నిర్ణయంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు పేదలకు వైద్య విద్య దూరం అవుతుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండాల్సిన కళా శాలలను ప్రైవేట్‌పరం చేస్తే ప్రజలకు వైద్యం కూడా దూరం అవుతుంది అన్నారు.చంద్రబాబు తీరు, కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్‌ను కలిసి అందజేస్తాం.. సీఎం చంద్రబాబు కుట్రలకు అడ్డుకట్ట వేసే బాధ్యతను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకుంది. ఈ ప్రజా ఉద్యమంలో మేధావులు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, యువత, రాజకీ యాలకు అతీతంగా పార్టీలు పాల్గొనాలనికోరుతున్నాను..అందరూ కలిసి



కట్టుగా ప్రభుత్వం మెడలు వంచుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు మరియు మున్సిపాలిటీ అబ్బర్వర్లునాగార్జున రెడ్డి,లయన్ భాస్కర్ రెడ్డి అంబవరం వైఎస్ఆర్ సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరు రమణారెడ్డి, వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల పల్లె కేశవరెడ్డి మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, గోపాలస్వామి, మున్సిపాలిటీ పార్టీ కన్వీనర్ సుందర్ రామిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు, కౌన్సిలర్లు, రాష్ట్ర మరియు జిల్లా మరియు నియోజకవర్గ అనుబంధ విభాగాల నాయకులు, మాజీ డైరెక్టర్లు, పార్టీ మహిళా నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్టీసీ స్థలంలో రూములు కడతామని తీసుకున్న డబ్బుల పై సమాధానం చెప్పాలి..!

## 1,10,45,000 రూపాయలు డిడి రూపంలో తీసుకున్న డబ్బులు ఎక్కడ..

## సిపిఐ ఎంఎల్ లిపరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ స్థలంలో రూములు కడతామని తీసుకున్న డబ్బుల పై సమాధానం చెప్పాలిఅని అదేవిధంగా రూ.1,10,45,000 రూపాయలు డిడి రూపంలో తీసుకున్న డబ్బులు ఎక్కడఅని సిపిఐ ఎంఎల్ లిపరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్ తెలపాలని డిమాండ్ చేశారు.2016 వ సంవత్సరం చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డు ఆర్ టి సి స్థలము నందు 96 రూముల కొరకు ఒక్కొక్క రూమ్ కు రూ.1,15,000 చొప్పున అప్పుడు రాజంపేట ఆర్డిఓ పేరుతో తీసిన డిడి డబ్బులు మొత్తం రూ.1,10,45,000 ఎక్కడ ఉందో సమాధానం చెప్పాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ గారు డిమాండ్ చేశారు. సోమవారం మటన్, చికెన్ అంగడ్ల వ్యాపారస్తులతో మాట్లాడి విషయం కనుక్కొని అనంతరం ఆ పార్టీ కార్యాలయం నందు ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బద్వేల్ పట్టణం రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో 2016వ సంవత్సరం ఆనాడు పనిచేసిన మున్సిపల్ రెవెన్యూ అధికారులతో పాటు ఆర్డీవో పిల్లై గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీ నేతలు వ్యాపారవేత్తలు 33 సంవత్సరాలు లీజుకు ఒప్పందం చేసుకొని , మొత్తం 96 అంగళ్ళ దగ్గర ఆనాడు ఉన్న రాజంపేట రెవిన్యూ డివిజన్ అధికారి పేరుతో ఒక్కొక్కరు రూ.1,15,000 చొప్పున మొత్తం 96 రూములకు రూ.1,1045,000 డిడి రూపంలో తీసుకొని 9 సంవత్సరాల తో పాటు రూములు కట్టకుండా ఆ డబ్బుకు సమాధానం చెప్పకుండా వ్యాపారవేత్తలను మోసం చేయడం ఇది అన్యాయం కాదా అని ప్రశ్నించారు.తిరిగి అదే కూటమి ప్రభుత్వం అధికారంలో కొచ్చి 17 మాసాలు అవుతున్న ఇప్పుడు ఆర్టీవో కార్యాలయాల్లో సమావేశాల పేరుతో వ్యాపారవేత్తలను దగా చేయటం సిగ్గుచేటు అన్నారు. అదే రూములు కట్టి ఇచ్చుంటే బద్వేల్ పట్టణం సిద్ధపట్టం రోడ్ లో మటన్, చికెన్ అంగళ్ళ దగ్గర చెరువును తలపించేలా నీరు నిలబడేదా అని, డ్రైనేజ్ వ్యవస్థ ఇంత




అధ్వానంగా ఉండేదా అని ప్రశ్నించారు. డ్రైనేజీ కాలువలు నిర్మిస్తామని ఒకటిన్నర నెల కిందట కాలువలు తీసి అట్టే వదిలేయడం వల్ల వ్యాపారవేత్తలు, మాంసాహార ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వారన్నారు. తక్షణమే రెవిన్యూ, మున్సిపల్ అధికారులు కలుగజేసుకొని వ్యాపారవేత్తలు చెల్లించిన డబ్బును ఎక్కడ ఉందో బయటకు తీసి తక్షణమే రూముల నిర్మాణం కొరకు ప్రయత్నించకపోతే ఈనెల 25 తర్వాత ఆర్డీవో కార్యాలయం ఆవరణంలో చికెన్, మటన్ అంగళ్లు ఏర్పాటు చేస్తామని వారు హెచ్చరిక చేశారు. కొద్దిపాటి వర్షానికి అంగళ్ళ ముందు జలమలమై పారుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , పట్టణంలో 35 వార్డులలో ఇంటి పన్నుల పేరుతో వసూలు చేసిన డబ్బులు ఏ అభివృద్ధికి పెడుతున్నారు అర్థం కావడంలేదని ,గత ప్రభుత్వంలో వచ్చిన 130 కోట్లు ఎక్కడ ఖర్చు పెట్టారో సమాధానం చెప్పాలని , ఇప్పుడైనా మునిసిపల్, రెవిన్యూ అధికారులు ముందుకు వస్తే వ్యాపారవేచ్చులే స్వచ్ఛందంగా రూములు కట్టుకొని ప్రభుత్వ ఆదాయానికి నిధులు సమకూరుస్తారని వారన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కే. జకరయ్య ఏరియా కమిటీ సభ్యులు విజయరావు, చంద్రపాల్, బాబు, నారాయణ, పాండు, చెన్నయ్య, శివరాం తదితరులు పాల్గొన్నారు.

# లక్షల రూపాయలు బొక్కిన డ్వాక్రా సిఆర్పిలు

### డ్వాక్రా సిఆర్పిలు – అంతులేని అక్రమాలు.

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** సిఆర్పిలు రాబందులు ఆర్ ఎం ఎస్ అధ్యక్ష కార్యదర్శులు తస్లిమ్, లక్ష్మీదేవి.డ్వాక్రా సంఘాల వల్ల మహిళలు ఎంతో అభివృద్ధి చెందుతా ఉంటే! మేము మాత్రం అప్పుల ఊబిలో కూరుకపోతున్నామని, సిఆర్పి శ్రీదేవి, వరాలు ల చెర నుండి విముక్తిని ప్రసాదించాలని, రాయలసీమ మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తస్లీమ్, లక్ష్మీదేవి కోరారు. కడప నగ రంలోని గౌస్ నగర్ గంజికుంట కాలనీకి చెందిన కొంతమంది మహిళలు, హాజీవలి అనే డ్వాక్రా సంఘం ఏర్పాటు చేసుకొని,నెల నెల అందులో పొదుపు చేసుకుంటూ ప్రభుత్వాలు, బ్యాంకు లు ఇస్తున్న లోన్ల ద్వారా వారు అభివృద్ధి బాటలో సాగుతుండే వారిని,ఇలాంటి తరుణంలో ఆర్పిలు రంగ ప్రవేశం చేసి అమాయకులైన గ్రూపు సభ్యులను మభ్యపెట్టి లక్షల రూపాయలను బోక్కుతున్నారని వారన్నారు,హాజివల్లి గ్రూప్ ద్వారా 2022లో 15 లక్షల రూపాయలు లోను మంజూర అయిందని, ఇందులో 10 మందికి గాను 13 లక్షల 50 వేల రూపాయలు సభ్యులు పంచుకున్నారని, అందులో కూడా 50 వేల సిఆర్పిలు కమిషన్ గా తీసుకున్నారని వారు తెలిపారు, అమాయకులైన గ్రూప్ సభ్యులు దీని ప్రశ్నించకపోగా మొత్తం 15 లక్షల డబ్బులను పొదుపు,వడ్డీలతో కలిపి 2025 జూన్ నాటికి పూర్తిగా చెల్లించేశారు,ఇందులో 2022, 23



సంవత్సరానికి సంబంధించి గ్రూప్ లీడర్ చెల్లించాలని, 2023 నుండి 2025 వరకు ఆర్పిలు శ్రీదేవి, వరాలు చెల్లించే వారని, వారు సభ్యుల దగ్గర డబ్బులు వసూలు చేసుకుని బ్యాంకులో సక్రమంగా చెల్లించలేదని, లోన్ కాల పరిమితి పూర్తి అయిన కూడా ఇంకా ఆరు లక్షల పైబడి డబ్బు కట్టాలని ఆర్పీలు సభ్యులను వేధిస్తున్నారని వారి వివరించారు.అక్రమాలకు పాల్పడి లక్షల రూపాయలు బొక్కిన శ్రీదేవి వరాలు ఆర్పీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేకుంటే మెప్మా కార్యాలయం నందు గ్రూప్ కుటుంబ సభ్యులతో కలసి ఆందోళన చేస్తామని వారు తెలిపారు.కార్యక్రమంలో ఆర్ సి పి నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, నసీమాన్, షాకిర్నా, బాను తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే నగర్ లో రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఆర్కే నగర్ లో నిల్వ ఉన్న నీటిని తొలగించి రోగాల నుండి కాపాడండి. ఆర్ సి పి నాయకులు సుబ్బరాయుడు, లక్ష్మీదేవి. ఆర్కే నగర్ లో రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేక ఈ ప్రాంత ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, కూటమి ప్రభుత్వం, కార్పొరేషన్ అధికారులు ఈ ప్రాంతంలో ఉన్న అన్ని రోడ్లను, డ్రైనేజీ కాలువలను నిర్మించాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు చాపల సుబ్బరాయుడు, లక్ష్మీదేవి కోరారు. మా బ్రతుకులు పెనం మీద నుంచి పోయిలో పడిన చందంగా మారిందని, ఇప్పటికీ 25 ఏళ్ల నుంచి రోడ్లు, డ్రైనేజీ కాలువలో లేక నానా అవస్థలు పడతా ఉంటే! గత పది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు నగరంలోని నీరంతా మా ప్రాంతంలో చేరిందని, నడవడానికి దారి లేకపోవడం ఒకటైతే, నిలిచిన నీరు ద్వారా రోగాలు వ్యాప్తిస్తున్నాయని వారు ఆవేదన చెందారు. ఆర్కే నగర్ లోతట్టు ప్రాంతమైన సాయిబాబా గుడి, చర్చి పరిసర ప్రాంతాలలో నీరు అధికంగా చేరిందని, ఆర్ సి పి చొరవతో కొంతవరకు నీటిని బయటకు పంపామని,



ఇంకను పెద్ద సంఖ్యలో నీరు ఆ ప్రాంతంలో నిలువ ఉన్నాయని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వాటిని తక్షణమే బయటకు పంపించి, ఈ ప్రాంత ప్రజలను రోగాల భార్యనుండి కాపాడాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ కోరుతా ఉందన్నారు. వారు కోరారు. కార్యక్రమంలో మడగలం ప్రసాద్, తస్లిమ్ పాల్గొన్నారు.

# బద్వేల్ పట్టణంలోని మాంసపు దుకాణాలను తనిఖీలు

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని మాంసం విక్రయాలు నిర్వహించే దుకాణాలను బద్వేల్ మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఉదయం ఆరు గంటల నుంచి చికెన్,మటన్ షాప్ లను తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా షాపు యజమానులకు సూచనలు ఇస్తూ ప్రధాన రహదారుల వెంబడి భారీ వాహనాలు ప్రయాణిస్తున్న సందర్భంగా ఆరుబయట మాంసపుకృతులను తగిలించి అమ్మకాల నిర్వహించరాదన్నారు. వాటిపై దుమ్ము ధూళి పడకుండా ప్లాస్టిక్ కవర్లు అమర్చుకోవాలని సలహా ఇచ్చారు. మాంసం విక్రయించే పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు మాంసంకృతులకు సంబంధించిన వేస్టేజ్ ని దుకాణాలలో ఉంచకుండా సత్వరమే తరలించాలని వారికి తెలిపారు. కొనుగోలుదారులకు మాంసం అమ్మేటప్పుడు వారికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వాడ రాదు అని , బయోడిగ్రేడబుల్ కవర్స్ మాత్రమే వాడాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది అని సూచించారు. రెవిన్యూ డివిజనల్ అధికారి వారి సమక్షంలో చెప్పిన విధంగా బయోడీగ్రేడబుల్ కవర్లను వాడటంతో పాటు, పరిశుభ్రతను పాటిస్తున్నారా లేదా అని తనఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

# అక్రమాలకు పాల్పడిన డీఈవో శంషుద్దీన్

## విచారణ జరిపి సస్పెండ్ చేయాలని



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** పిజిఆర్ఎస్ లో పిడిఎస్ యు,ఆర్ఎస్ఎఫ్, ఎన్ఎన్ఎస్ ఎఫ్ నాయకులు వినతి జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్ బాధ్యతలు చేపట్టినప్పుడు నుండి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ లో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడుకు పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, ఆర్ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డి.ఎం.ఓబులేష్ యాదవ్,ఎన్ఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రసన్నకుమార్ లు వినతిపత్రం ఇచ్చారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైయస్సార్ కడప జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ శంషుద్దీన్ ,డిసిఈబి సెక్రెటరీ విజయ భాస్కర్ రెడ్డి ద్వారా డీసీఈబి అకౌంట్లో ఉన్న డబ్బులు ఎస్జిటీ ట్రాన్స్ఫర్స్ విషయంలో ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఒక లక్ష రూపాయలు డిసీఈబి అకౌంట్లో లేకుండా వాడుకోవడం జరిగిందన్నారు,డీఎస్సీ కొరకు విడుదలైన డబ్బులల్లో డిసిఈబి ద్వారా 95,000 స్వాహా చేశారన్నారు. 2025 మార్చిలో జరిగిన ఓపెన్ పరీక్షలలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఓపెన్ పాఠశాల కోఆర్డినేటర్ సాంబశివరెడ్డి ద్వారా వివిధ సెంటర్ల నుండి 25 లక్షల రూపాయలు వసూలు చేసి డిఈఓ శంషుద్దీన్ ,ఆర్జెడి శామ్యూల్ కూడా తీసుకున్నారన్నారు.డీఈఓ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తున్న రామకృష్ణ ద్వారా ఇటీవల గుర్తింపు లేకుండా కొనసాగుతున్న ప్లే స్కూల్ గుర్తింపు లేదంటూ నోటీసులు ఇచ్చి మూసివేయాలంటూ హుకుం జారీ చేసి కడప ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది పెంచలయ్య ద్వారా వేలాది రూపాయలు ప్లే స్కూల్ యాజమాన్యం దగ్గర బేరం కుదుర్చు కున్నారన్నారు.ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా మంజూరైన కార్పొరేట్ ,ప్రైవేట్ పాఠశాలల్లో విషయంలో లక్షలాది రూపాయలు డబ్బులు తీసుకున్నారన్నారు.డిఈఓ శంషుద్దీన్ తో పాటు ఆర్జెడి శామ్యూల్, ఏడి విజయకుమార్ ప్రధాన సూత్రధారుల వారి వాటా ఉందన్నారు.

# తమ్ముని హత్య చేసిన అన్న అరెస్ట్ - రిమాండ్‌కు తరలింపు

## ఆస్తి వివాదం నేపథ్యంలో ఘోర ఘటన - చెడు వ్యసనాలు మనిషిని నాశనం చేస్తాయి- సీఐ రోషన్..

**కమలాపురం మేజర్‌న్యూస్ :** సొంత తమ్ముడు మూల విశ్వనాథ్ రెడ్డిని, అన్న మూల చెన్నారెడ్డి మాంసం కొట్టే మొద్దుతో కొట్టి హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది, జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, డీఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో సీఐ షేక్ రోషన్, ఎస్సై విద్యాసాగర్ సిబ్బందితో కలిసి ఏర్పాటుచేసిన ప్రత్యేక బృందం సోమవారం మధ్యాహ్నం సి గోపలాపురం గ్రామ క్రాస్ రోడ్డు వద్ద చెన్నారెడ్డిని పట్టుకొని అరెస్టు చేసి కోర్టుకు హాజరుచేసి రిమాండ్‌కు తరలించింది, ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో సిఐ రోషన్, ఎస్ఐ విద్యాసాగర్ లు మాట్లాడుతూ మండల పరిధిలోని అప్పారావుపల్లె గ్రామంలో జరిగిన కుటుంబ వివాదం ఘోర హత్యకు దారితీసిందన్నారు, చెన్నారెడ్డి వివాహం కాని వ్యక్తి కాగా, తమ్ముడు విశ్వనాథ్ రెడ్డి కుటుంబంతో కలిసి ఉంటూ మద్యం మరియు ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడ్డాడు, గతంలో ఆస్తి సంబంధిత వివాదాల నేపథ్యంలో తమ్ముడిపై కక్ష పెంచుకున్న చెన్నారెడ్డి, గత గురువారం మధ్యాహ్నం (30వ తేదీ) బైకుపై వెళ్తున్న విశ్వనాథ్ రెడ్డిని గ్రామంలోనే ఒక



మిద్దెపై ఎదురు చూసి అక్కడికి రాగానే మొద్దుతో తలపై బలంగా కొట్టగా రక్తం వచ్చి మృతి చెందారన్నారు, ప్రజలు చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోకూడదు, చిన్న ఆవేశం జీవితాన్ని చీకటి లోకి నెడుతుంది, సమస్యలు వస్తే చట్టపరంగా పరిష్కారం పొందాలి, చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవు అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

# భక్తిశ్రద్ధలతో శివయ్యకు పూజలు



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కార్తీక సోమవారం శివయ్యకు అత్యుత ప్రీతిక రమైన రోజు శివయ్య ను పూజించడానికి ఉపవాసం దానధర్మాలు చేయడానికి శివాల యాలను దర్శించడానికి చాలా పవిత్రమైన రోజుగా భక్తులు భావిస్తారు. కార్తిక సోమ వారం సందర్భంగా మండల పరిధిలోని చదిపిరాల ఆగష్టేశ్వర స్వామి ఆలయం నందు కమలాపురం, ఎర్రగుడిపాడు, పెద్ద చెప్పలి శివ శివఆలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహి ంచారు చదిపిరాల లోని అగస్టేశ్వర స్వామి ఆలయంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్తీక సోమ వారం రోజున చేసే ప్రత్యేక పూజలు అభిషే కాలు వల్ల ఏడు జన్మల పాపాలు తొలగి పోతాయని భక్తులు నమ్ముతారు, శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కార్తీక మాసం మొత్తం శివయ్యకు ప్రీతికరమైన నది అందులో కార్తీక సోమవారాని కి ప్రత్యేకత ప్రాముఖ్యత ఉంది. ఉపవాసం ఉండి శివయ్యకు ప్రత్యేక పూజల చేస్తే పాపాలు తొలగిపోతాయి మోక్షం లభిస్తుందని పురాణం చెబుతుందని కార్తీక సోమవారం శివాలయాలను దర్శించడం శివయ్యకు అభిషేకం చేయడం దానధర్మాలు చేయడం దీపారాధన చేయడం వంటివి భక్తులు చేస్తారని కార్తీక సోమవారం ప్రారంభం అయితే అది శుభ ఫలితాలకు సాంకేతికమని పండితులు చెబుతారు. కార్తీక మాసంలో పురాణం చదవడం వినడం కూడా మంచిదని పండితులు చెబుతూ ఉంటారు.కార్తీక మాసంలో సోమవారం రోజున శివయ్యను భక్తితో ఆరాధిస్తే పుణ్యం వస్తుందని భక్తులు భావిస్తార.

# శ్రీచరణి భారత జట్టులో మన జిల్లా ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లింది ఎమ్మెల్యే మాధవి రెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** ఐ సి సి ఉమెన్స్ వరల్డ్ కప్ లో భారత మహిళా జట్టు గెలిచిన చారిత్రాత్మక విజయం దేశం మొత్తం గర్వపడే విధంగా గెలుపొ ందారని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మన భారత తారలు అద్భుతమైన ప్రతిభతో ప్రపంచానికి మహిళా శక్తిని నిరూపిం చారన్నారు. వారికి హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలుపుతున్నాన న్నారు. అత్యంత గర్వకారణం ఈ విజయంలో మన కడప జిల్లా తెలుగమ్మాయి శ్రీచరణి భారత జట్టులో భాగమై మెరిసి, ప్రదర్శనతో దేశాన్ని అలరించిందన్నారు. మన జిల్లా నుంచి ప్రపంచ స్థాయికి ఎదిగి భారత్ గెలుపులో భాగమై నిలిచినందుకు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానన్నారు.మహిళలు అన్ని రంగాలల్లో ముందుకు రావడానికి ప్రోత్సాహం మరియు మద్దతు అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం ఎంతో కీలక పాత్ర పోషిస్తోంది. భవిష్యత్తులో కూడా మహిళా క్రీడాకారిణులు ప్రపంచ వేదికపై మరింతగా రాణిం చేందుకు ప్రభుత్వం నుండి మరింత బలోపేతం చేసే కార్యక్రమాలు కొనసా గుతాయి.మన కడపలో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులు ముందుకు రావాలి. వారికి కావలసిన సహకారం, మార్గదర్శకత, అవకాశాలు అందిం చేందుకు నేను ఎప్పుడూ సిద్ధంగా ఉన్నానన్నారు.సమావేశంలో రెడ్డయ్య యాదవ్ పాల్గొన్నారు.

# ముస్సిపాలిటీ స్థలంలో కూరగాయల రైతులు మాత్రమే విక్రయించాలి..!

## దళారులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించము.. మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి..



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మునిసిపాలిటీకి సంబంధించిన కాళీ ప్రదేశంలో ఆరుగాలం కష్టించిన రైతుల కొరకు ప్రత్యేక స్థలం కేటాయించి వారు పండించిన పంటలను అమ్మే విధంగా స్థలం కేటా యించామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు మాత్రమే వినియోగి ంచుకోవాలి తప్ప దళారులను ఎటువంటి పరిస్థితుల్లోఅనుమతించకూడదని ఆయన సిబ్బందికి ఆదేశించారు. వివరాల్లోకి వెళితే రైతులు పండించిన తమ పంటను అమ్ముకునేందుకు మున్సిపాలిటీ పరిధిలో సరైన స్థలం లేకపోవడంతో వారి వ్యాపార లావాదేవీల కొరకు మైదుకూరు రోడ్డు లోనీ మునిసిపల్ ఆఫీస్ పెట్రోల్ బంక్ పక్కన గల సంత మార్కెట్ స్థలంలో రైతులు మాత్రమే విక్ర యాల నిర్వహించేందుకు ఏర్పాటు చేశామన్నారు. రైతులువారు పండించిన అమ్మకాలు నిర్వహించేటప్పుడు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వ్యాపా రకలాపాలు కొనసాగించ వలెనుఅని వారికి సూచించారు. .అదేవిధంగా దళారులు ఎట్టి పరిస్థితుల్లో సంత మార్కెట్ స్థలం నందు వ్యాపార కార్యక లాపాలు చేయరాదుఅన్నారు. ఆయన రైతులతో సమావేశం నిర్వహించి మీ వ్యాపార లను ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నిర్వహించుకోవాలని తెలిపారు కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడంపై వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం.



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలపల్లె పంచాయతీ పరిధిలోని బుగ్గలేటిపల్లెలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడంపై వ్యతిరేకంగా వై. యస్. ఆర్. సి. పి.ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. గ్రామం లోని ముఖ్య నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గూడా ప్రభాకర్ రెడ్డి, గూడా సదానందరెడ్డి పాల్గొన్నారు. పరిశీలకులుగా నీలఖంఠారెడ్డి, రామచంద్ర యాదవ్, గజ్జల లక్ష్మిరెడ్డి, గజ్జెల బాలసుబ్బారెడ్డి, నాగసుబ్బారెడ్డి, కత్తి సుబ్బరాయుడు, బత్తల సుబ్బరాయుడు, బొల్లిశెట్టి హరీష్ పాల్గొన్నారు.

# 1397 సర్వే నంబర్ లోని ఆసైన్డ్ లబ్ధిదారులకు భూములు సర్వే చేసి చూపించాలి.

## నకిలీ రికార్డులు సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీ 1397 సర్వే నెంబర్ లోని అసైన్డ్ మెంట్ లబ్ధిదారులకు భూములను సర్వే చేసి చూపాలని నకిలీ రికార్డులు సృష్టించి ఆన్లైన్ చేసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం బ్రహ్మంగారిమఠం మండల తహసిల్దార్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. 2007వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం భూ పంపిణీలో భాగంగా అసైన్డ్ మెంట్ ద్వారా 1397 సర్వే నెంబర్ నందు ఎస్సీ, బీసీ, ఓసి సామాజిక వర్గాలలోని భూమిలేని పేదలకు అసైన్డ్ మెంట్ కమిటీ ద్వారా పట్టాలు మంజూరు చేసిందని తర్వాత కాలంలో పాలకుల అధికారుల నిర్లక్ష్యం కారణంగ పట్టాలకు సర్వే చేసి భూములను చూపించలేదని వారు గుర్తు చేశారు. తర్వాత కాలంలో ప్రభుత్వాలు మారిన ప్రతిసారి వాటికి సంబంధించిన నాయకులు బోగస్ రికార్డులతో ఆన్లైన్ చేయించుకున్నారని నిజమైన లబ్ధిదారులు ఆన్లైన్ కోసం సంవత్సరాల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉన్న వారిని పట్టించుకున్న పాపాన పోలేదని అక్రమార్కులకు మాత్రం రాజమార్గంలో రికార్డులు సృష్టించబడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక దపాలుగా నకిలీ రికార్డులతో బ్యాంకుల ద్వారా రుణాలు కూడా పొందారని వారు



ఆరోపించారు. వెంటనే 1397 సర్వే నెంబర్ లోని అసైన్డ్ మెంట్ లబ్ధిదారులకు భూములను ఆన్లైన్ చేయాలని, అసైన్డ్ పట్టాలకు కొలతలు వేసి హద్దులు చూపాలని, నకిలీ రికార్డులు సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అవినీతికి పాల్పడి నకిలీ రికార్డులతో ఆన్లైన్ చేసిన అప్పటి మండల రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేసి కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సానా గోవిందస్వామి, రెబ్బ నరసింహులు అజయ్ కుమార్ నాయకులు, లబ్ధిదారులు గురు బ్రహ్మాచారి, కటారు వెంకటరమణ, లక్ష్మీ రెడ్డి, నాగసుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** నగరంలోని మృత్యుంజయ కుంట శివాల యంలో కార్తీక మాసం పురస్కరించుకొని కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి సోమవారం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణంలో ఆమె భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, భక్తులకు ప్రసాదంగా అందించారు. స్వామివారి ప్రసాదాలు అర్చకులు ఎమ్మెల్యేకు అందించారు. ముందుగా ఆలయ అర్చకులు ఆలయం ముఖద్వారం వద్ద ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

## దానిమ్మ గింజలతో ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి..!





**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో వెలసి ఉన్న శ్రీ దుర్గా సమేత మల్లేశ్వర దేవస్థానమునందు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్తీకమాసం పురస్కరించుకొనిరెండొవ సోమవారం సందర్భంగా శ్రీ మల్లేశ్వర స్వామి వారి కీ ఆలయ అర్చకులు సూర్యోద పూర్వం మల్లేశ్వర స్వామి లింగానికి రుద్రాభిషేకం భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారినిదానిమ్మ గింజల తో ప్రత్యేకముగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. కార్తీక మాసంలో రెండవ సోమవారం కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి కాయ కర్పూరం పాలు విభూది తదితర సామాగ్రిని స్వామి వారికి అందజేసి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం స్వామివారికి కాయా కర్పూరం అందజేసి భక్తి చాటుకున్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దర్శించుకున్న అర్బన్ సిఐ లింగప్ప



**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణములో వెలసి యున్న శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థానంలోని కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భముగా సోమవారం ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు అర్బన్ సీఐ లింగప్ప స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు సిఐ లింగప్పకు ప్రధాన అర్చకులు దీపు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారిని దర్శించుకున్న అర్బన్ ఆర్యవైశ్య ప్రముఖుడు టిడిపి సీనియర్ నాయకుడు వడ్లపూటి నాగభూషణం. మనోహర్ రెడ్డి సీనియర్ జర్నలిస్ట్ గురు ఆయనకు సాంప్రదాయబద్ధంగా శాలవాకప్పి సన్మానించి అమ్మవారి కుంకుమ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రయాణికులు విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలి

### మద్యం తాగి బస్సు నడిపితే కఠిన చర్యలు స్వామి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్



**పులివెందుల, మేజర్‌న్యూస్:** డ్రైవర్లు ప్రయాణికులు మరియు విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాముఖ్యత ఇచ్చి తమ విధులు నిర్వర్తించాలని, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పులివెందులలోని మోటార్ వెహికల్ కార్యాలయము నందు పాఠశాలల బస్సు యాజమాన్యం,ప్రైవేట్ వాహనాల నిర్వహణ దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తగు సూచనలు సలహాలను అందించారు. వాటిలో భాగంగా బస్సు యాజమాన్యాలు ప్రయాణికులు, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అత్యవసర పరిస్థితుల నుండి బయటపడే నివారణ మార్గాలలో భాగంగా ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్స్, అగ్నిమాపక నివారణ మార్గాలు, సేఫ్టీ మెజర్స్ మరియు వాటిని ఉపయోగించే విధానాలను, బస్సు ఎక్కేటప్పుడు మరియు దిగేటప్పుడు పరిసర ప్రాంతాలను గమనించాలని ఎప్పటికప్పుడు ప్రయాణికులు మరియు విద్యార్థులకు రహదారి భద్రత గురించి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ బస్సు మరియు ప్రైవేట్ యాజమాన్యం డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

### జిల్లా అధికారులు పెండింగ్ అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభభవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లా అధికారులు పెండింగ్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారం అందించాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్‌లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులతో పీజిఆర్ఎస్ పెండింగ్ అర్జీల పై సమీక్ష చేశారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.



ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు పరిశీలిస్తే..

కొండాపురం మండలం చౌటుపల్లి గ్రామానికి చెందిన వెంకట నాగలక్ష్మి అని నేను అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సూపర్వైజర్‌గా పని చేస్తున్నానని ఇటీవల ఉద్యోగం నుంచి తొలగించారని, నాకు ఎంఏబీఈడీ క్వాలిఫికేషన్ ఉన్నందున ఏదైనా కాంట్రాక్ట్ ప్రాధిపథకన టీచర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. చిమ్మామియా పేటలోని అబ్దుల్ రౌఫ్ ఐడియల్ గ్లోబల్ స్కూల్ నందు మా ఇద్దరి కూతుర్లను చేర్పించామని కొన్ని అనివార్య కారణాల వల్ల స్కూలు మార్చడం జరిగిందని కానీ వారు టీసీ ఇవ్వకుండా ఇబ్బందికి గురి చేస్తున్నారని, డీఈవో చెప్పిన టీసీ ఇవ్వడంలేదని, మా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని టీసీ ఇప్పించాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకటపతి, జడ్పీ సీఈఓ ఓబులమ్మ, మెప్మా పీడీ కిరణ్ కుమార్, డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే వైకాపా ఆధ్వర్యంలో ఉద్యమం -ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం

### ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

**పులివెందుల, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, మెడికల్ కళాశాలలో ప్రైవేటు పరం చేయడం ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, రాష్ట్రంలో అన్నదాత ఆర్తనాదాలు ఎక్కువయ్యాయని, నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కుట్రలు ఎక్కువయ్యాయని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెంటనే ఉపరసంహరించుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్నదాత ఆర్తనాదాలు ఎక్కువయ్యాయని, కూటమి ప్రభుత్వం రైతన్నను పట్టించుకోవడంలేదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు. ఎర్రగడ్డలు, చిని, టమోటా రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రావడంలేదని గగ్గోలు పెడుతున్న ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చడంలో విఫలమైందన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం



ఎదురుచూస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 18నెల లు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో స్కిల్ కాంపెటిషన్




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో, వృత్తి విద్య విభాగం నిర్వహించిన స్కిల్ కాంపెటిషన్ సోమవారం జెడ్పీహెచ్ఎస్ ఎస్. మైదుకూరులో ఘనంగా జరిగింది. పాఠశాలలో ఉన్న మూడు వృత్తి విద్యా కోర్సులైన బిఫ్ఎస్ఐ, ఐటి, ఐటిఈఎస్, ఎలక్ట్రానిక్స్ ట్రేడ్లకు చెందిన విద్యార్థులు ఈ పోటీలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని వృత్తి శిక్షకులు సమన్వయం చేయగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇలియాస్ అహ్మద్, ప్రత్యేకంగా ప్రోత్సహించారు.ఈ కార్యక్రమాన్ని వృత్తి శిక్షకులు శ్రీ బోడిపల్లి తేజ, శ్రీ జెర్రీ గురు మోహన్ మరియు మధురిమ (ఎలక్ట్రానిక్స్) సమన్వయం చేశారు. అన్ని ట్రేడ్ల బృందాలు తమ వర్కింగ్ మోడల్స్‌ను ప్రజెంట్ చేశాయి. పోటీ ఫలితాల ప్రకారం ఐటీ, ఐటీ ఈ ఎస్ ట్రేడ్ నుండి ఒక బృందం, ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ నుండి ఒక బృందం మరియు ట్రేడ్ నుండి రెండు బృందాలు జిల్లా స్థాయి స్కిల్ కాంపెటిషన్‌కు ఎంపికయ్యాయి. ఈ బృందాలు నవంబర్న 11 జరిగే జిల్లా స్థాయి పోటీలో పాల్గొనను న్నాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వృత్తి శిక్షకుల సమష్టి కృషిని అభినందించారు.

సూర్య నేటి దినపత్రిక www.suryaa.com

గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, తొండూరు, చక్రాయపేట, వి.ఎన్.పల్లి, గోపవరం
సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

# ప్రజలతో కలిసి ప్రైవేటీకరణను కచ్చితంగా అడ్డుకుంటాం

## ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే శ్రీమతి డా.దాసరి సుధ

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మడలం లో కోటి సంతకాలు కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీడీసీ గోవింద్ రెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే శ్రీమతి డా.దాసరి సుధ కల్లూరు రమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రివర్యులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లో మా ప్రభుత్వం లో 17 మెడికల్ కాలేజీలు లకు శ్రీకారం చుట్టడం జరిగింది అని తెలిపారు పేదలకు కార్పొరేట్ తరహాలో నాణ్యమైన వైద్యం అందించాలని,వైద్య విద్య కోసం మన పిల్లలు ఇతర దేశాలకు వెళ్లకుండా ఇక్కడే అందేలా,పేద విద్యార్థులు సైతం సులభతరంగా వైద్య విద్యను అభ్యసించాలి అని ఒక మంచి ఉద్దేశం తో ఈ 17 మెడికల్ కాలేజీలు లకు శ్రీకారం చుట్టడం జరిగింది అని తెలిపారు 17 మెడికల్ కాలేజీ లు ప్రారంభించి దాంట్లో 5 మెడికల్ కాలేజీలు నిర్మాణాలు పూర్తి చేసి సీట్లు కూడా అందుబాటు లోకి తేవడం జరిగింది అని తెలిపారు మా ప్రభుత్వం లో వైద్య రరం లో కని విని ఎరుగని రీతి లో విప్లవాత్మకమైన మార్పులు తేవడం జరిగింది అని తెలిపారు ముఖ్యంగా 54000 వేల ఉద్యోగాలు పూర్తి స్థాయి లో భర్తీ చేసి ఎక్కడా కూడా కాలీ లేకుండా చేయడం 400 కోట్లతో 512 అర్బన్ హెల్త్ సెంటర్లు కొత్తగా ప్రారంభించడం 350 కోట్లతో కొత్తగా 108,104 వాహనాలు కొనుగోలు చేయడం ఆరోగ్య శ్రీ ని 25 లక్షలకు పెంచడం గతం లో ఆరోగ్య శ్రీ కింద 1020 ప్రొసీజర్ లు ఉంటే వాటి ని కొత్తగా 3250 కి పెంచడం ప్రతి గ్రామం లో ఒక విలేజ్ హెల్త్ క్లినిక్ ను ఏర్పాటు చేసి అక్కడే ఒక నర్సు ను కూడా నియమించడం జరిగింది. ఎప్పుడూ లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ను ప్రవేశ పెట్టి నెలకు రెండు సార్లు వైద్యులను గ్రామాలకు పంపించేలా చేయడం జరిగింది అని తెలిపారు. ఈ విధంగా మా ప్రభుత్వం లో ఎప్పుడూ లేని విధంగా వైద్య రంగం లో గొప్ప మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగింది అని కొనియాడారు



కానీ ఈ కూటమి ప్రభుత్వం మా ప్రభుత్వం లో తీసుకొచ్చిన మెడికల్ కాలేజీలు ను ప్రైవేటీకరణ చేస్తూ నోటిఫికేషన్ కూడా ఇవ్వడం చాలా దారుణం ప్రైవేటీకరణ చేయడం వలన పేదలకు నాణ్యమైన వైద్యం అందదు.మళ్ళీ వైద్యం కోసం అప్పులు చేయాలి వైద్య విద్యను అభ్యసించాలి అనుకునే విద్యార్థులకు వైద్యవిద్య అందదు.వారు వైద్య విద్య కోసం ఇతర దేశాలకు వెళ్లి కోట్ల రూపాయలతో చదవాలి ఇది పేద విద్యార్థులకు చాలా కష్టం. ప్రైవేటీకరణ చేసి ఒక సంస్థ కు కాలేజీ లను అప్ప చెప్పి వారి ద్వారా కోట్ల రూపాయలు దండుకోవాలని ఈ కూటమి నాయకులు ఆలోచన కావున మా వై.యస్.ఆర్.సి పార్టీ తరుపున మా నాయకుడు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లో ప్రజలతో కలిసి ఒక ఉద్యమం లాగా గ్రామ గ్రామ నా తిరిగి ప్రజలను చైతన్యం పరిచి కోటి సంతకాలు సేకరించి ఈ ప్రైవేటీకరణను కచ్చితంగా అడ్డుకుంటాం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు సగిలి సుదర్శన్, మండల వైసీపీ నాయకులు గురువి రెడ్డి నారాయణ ,వైస్ ఎంపీపీ అన్నా రెడ్డి భాస్కర్ రెడ్డి చిత్త రాజశేఖర్ రెడ్డి పులి వీరారెడ్డి ఖాతా సుబ్బారెడ్డి సర్పంచ్ రాంబాబు ఇతర ముఖ్యమైన నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** నగరంలోని కృష్ణ సర్కిల్ సమీపంలో ఎన్ క్యాప్ నిధులు రూ, 113 లక్షల వ్యయంతో ఆరు సర్కిల్ ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు పనులకు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి సోమవారం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రాఫిక్ భద్రతను మరింత బలోపేతం చేయడంలో ఈ సిగ్నల్ వ్యవస్థలు కీలకపాత్ర పోషిస్తాయని చెప్పారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రజలకు సురక్షిత రహదారి ప్రయాణం అందించేందుకు ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మనోజ్, ట్రాఫిక్ సిఐ జావిద్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో స్కిల్ కాంపెటిషన్,




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో, వృత్తి విద్య విభాగం నిర్వహించిన స్కిల్ కాంపెటిషన్ సోమవారం జెడ్పీహెచ్ఎస్ ఎస్. మైదుకూరులో ఘనంగా జరిగింది. పాఠశాలలో ఉన్న మూడు వృత్తి విద్యా కోర్సులైన బి ఫ్ ఎస్ ఐ, ఐ టి ఐటిఈఎస్, ఎలక్ట్రానిక్స్ ట్రేడ్లకు చెందిన విద్యార్థులు ఈ పోటీలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని వృత్తి శిక్షకులు సమన్వయం చేయగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఇలియాస్ అహ్మద్, ప్రత్యేకంగా ప్రోత్సహించారు.ఈ కార్యక్రమాన్ని వృత్తి శిక్షకులు శ్రీ బోడిపల్లి తేజ, శ్రీ జెర్రీ గురు మోహన్ మరియు శ్రీమతి మధురిమ (ఎలక్ట్రానిక్స్) సమన్వయం చేశారు. అన్ని ట్రేడ్ల బృందాలు తమ వర్కింగ్ మోడల్స్‌ను ప్రజెంట్ చేశాయి. పోటీ ఫలితాల ప్రకారం ఐటీ ఐటీ ఈ ఎస్ ట్రేడ్ నుండి ఒక బృందం, ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ నుండి ఒక బృందం మరియు బి ఫ్ ఎస్ ఐ ట్రేడ్ నుండి రెండు బృందాలు జిల్లా స్థాయి స్కిల్ కాంపెటిషన్‌కు ఎంపికయ్యాయి. ఈ బృందాలు నవంబర్11 జరిగే జిల్లా స్థాయి పోటీలో పాల్గొననున్నాయి.పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయులు వృత్తి శిక్షకుల సమష్టి కృషిని అభినందించారు.

## దళిత మహిళ దేవసుధ పై చెప్పుతో దాడి చేయడం అమానుషం

### జ్యోతి రెడ్డిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించండి.

### హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాదరావు.



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** బద్వేల్ సుమిత్ర నగర్ కు చెందిన షాలోము అనాథ ఆశ్రయం నిర్వాహకురాలు దళిత మహిళ అయిన అల్లూరి దేవాసుధా పై ఓ స్థలం విషయంలో చెప్పుతో కొట్టి దాడి చేసిన పెద్దిరెడ్డి జ్యోతిరెడ్డి నీ వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ నారాయణ, సీనియర్ దళిత నాయకులు గుడిమే సోమయ్య,మైదుకూరు నియోజకవర్గం హ్యూమన్ రైట్స్ కన్వీనర్ మురతోటి అలివేర్ లు పేర్కొన్నారు. పెద్దిరెడ్డి జ్యోతి రెడ్డికి పోలీసులు వత్తాసు పలుకుతూ రిమాండ్కు తరలించకుండా కాలయాపన చేస్తున్నారని దేవాసుధా బాధను మా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. పెద్దిరెడ్డి జ్యోతి రెడ్డిని అరెస్టు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## గండిక్షేత్రంలో ఘనంగా అంజన్న పవిత్రోత్సవాలు



**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని గండి క్షేత్రంలో అంజన్న పవిత్రోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం 2వ రోజు సందర్భంగా ఆలయ అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి నేతృత్వంలో తిరుమలకు చెందిన పాంచారాత్రాగమ పండితులు బీవీ రామానుజాచార్యులు, వీరి శిష్య బృందంచే వేద మంత్రోచ్చరణతో వేద దివ్య ప్రబంధ పారాయణలు ప్రారంభించారు. ద్వారా తోరణ ధ్వజకుంభారధన, మహాకుంభారాధన, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ట, మూలమంత్ర హెూమం, స్థపన తిరుమంజనం, పవిత్ర సమర్పణ, లఘు పూర్ణాహుతి, గోష్ఠి, త్రికాళ ఆరాధన, సుందరకాండ పారాయణం తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు పాలక మండలి ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, అసిస్టెంట్ కమిషనర్ జె.వి.సుబ్బయ్య లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, అర్చకులు రఘస్వామి, రామ్మోహన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పాలతల క్షేత్రంలో కార్తీక మాసం శోభాయమానం

### అధిక సంఖ్యలో భక్తుల రద్దీ. దేవాదాయ ఉప కమిషనర్ పర్యవేక్షణ.



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పొలతల మల్లేశ్వర స్వామి దేవ స్థానం రెండవ కార్తీక సోమవారము సందర్భంగా తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించు కోవటం జరిగింది. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఉప కమిషనర్ పట్టెం గురుప్రసాద్ పొలతల క్షేత్రమును పర్యవేక్షించడం జరిగింది. క్యూలైన్లు, దేవస్థాన పరిసర ప్రాంతాలు , కోనేరు పర్యవేక్షించి ఆలయ కార్యనిర్వహణాధికారి యం. క్రిష్ణ నాయక్ కు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఉప కమిషనర్ మట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దేవస్థానము మరియు డిపార్టుమెంటు తరుపున భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలుగకుండా సులువుగా దర్శనం కలిగే విధముగా ఏర్పాటు చేయడం జరిగింది ... కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సిరిగిరెడ్డి రాజారెడ్డి పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిమఠం మహా గురుకుల పాఠశాలలో శాశ్వత త్రాగునీరు ఏర్పాటు చేయాలి. జిల్లాలో ఉన్న కేజీవీబీ పాఠశాలలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలి. ఎద్దు రాహుల్ జిల్లా అధ్యక్షుడు

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠం మండలం తోట్లపల్లి సమీపంలో ఉన్న మహా గురుకుల పాఠశాలలో విద్యార్థులు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారు అందులో ప్రధానంగా త్రాగునీరు లేక అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారు. భోజనశాలలో పైపుల నుంచి వచ్చే నీటితోనే ప్లేట్లు కాళ్లు చేతులు కడుక్కుంటూ అవే నీరుని తాగాల్సిన పరిస్థితి అక్కడున్న విద్యార్థులు అనుభవిస్తున్నారు, దూర ప్రాంతాల నుంచి విద్యార్థులు అక్కడ చదువుకోవడానికి వస్తున్నారు,కానీ వారి తల్లిదండ్రులు మా విద్యార్థులు ఆరోగ్యంగా చదువుతున్నారు అనుకుంటున్నారు, కానీ ఇక్కడ వ్యాధులకు గురవుతూ చాలా ఇబ్బందికరమైన పరిశాలలో చదువును కొనసాగిస్తున్నారని చాలా బాగోద్వేగానికి గురవుతున్నారు, అక్కడ సరైన త్రాగునీరు వసతి లేక విద్యార్థులు ఇబ్బంది పడుతూ అనారోగ్యం గురవుతూ చదువుకు దూరమయ్యే పరిస్థితి కనపడుతుంది, కావున వెంటనే శాశ్వత త్రాగునీరును ఏర్పాటు చేయాలని, అలాగే జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో (కే జి వి పి) చదువుతున్న విద్యార్థులు ఈ మధ్యకాలంలో వాతావరణాని పట్టి విద్యార్థులకు అనారోగ్యానికి గురవుతున్నారు,కావున ప్రతి కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో



మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని చెప్పేసి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) గా కోరుతున్నాం. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు సుమంత్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీలో చేర్చడం తగదు



**పులివెందుల మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం తీసుకొచ్చిన. మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రయివేట్ పాట్నర్ పిపిపిలో చేర్చడం సరికాదని ఆలా చేస్తే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్య దూరం చేసినట్లు అవుతుందని 20 వ వార్డ్ కౌన్సలర్ శ్యామల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు కౌన్సిలర్ శ్యామల దేవి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజ్‌ల ప్రైవేట్‌కరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా వార్డులో ఇంటింటికి తిరగడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన పీపీపీ. విధానాన్ని వ్యతిరేకిస్తు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పీయివేటు పరం చేస్తే పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతుందని, ప్రయివేట్ వ్యక్తులకు అప్పగిస్తే అక్కడ వున్నా వనరులు వాడుకుని. నాశిరకమైన మెడిసిన్ తయారు అవుతుంది అని, దీని ద్వారా ప్రజలు అనారోగ్యం పాలు అయ్యే అవకాశం ఉందని వారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో మొత్తమ్ 17 మెడికల్ కాలేజీలు వస్తే అందులో మొత్తం 7. కాలేజీలు పూర్తి అయ్యి మంచి ఇన్ఫ్రా స్ట్రాక్చర్ తో పూర్తి అయ్యి మెడికల్ సీట్లు. ఓపెన్ అయ్యి విద్యార్థులు కుడా వైద్య విద్యను అభ్యశిస్తున్నారని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం 65% నిధులు కేటాయించిన మేము ప్రభుత్వ ఆధ్వర్యంలో నడపలేము అనడము. నేను దర్శనీకున్ని అని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి ఇది. సరైనది కాదని వారన్నారు. ఎందుకు ప్రయివేటేజేషన్ చేస్తున్నారు. వెంటనే ప్రయివేటు విధానాన్ని ఉపసంహారించుకుని జీవో నెంబర్ 590 ని రద్దు చెయ్యాలి అని లేని పక్షంలో ఉద్యమాలకు సిద్ధంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ఓ రసూల్, నరసారెడ్డి,చిన్న, ప్రదీప్ రెడ్డి, కుళ్లాయప్ప,వీర ఆంజనేయులు, మల్లేష్, వంశీ,మహేంద్ర, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమ్మాయిల క్రికెట్ ఆట స్ఫూర్తిదాయకం ఎస్. ఐ. సుభహాన్



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రపంచ కప్ మహిళా క్రికెట్ విజేత భారత దేశ యువతుల ఆట స్ఫూర్తిదాయకం అని పులివెందుల పట్టణ ఎస్ ఐ సుభహాన్ పేర్కొన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి మరియు కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల చే నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ ని ఎస్ ఐ సుభహాన్,ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ బాలనారాయణ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు కృష్ణారెడ్డి, జన విజ్ఞాన వేదిక సభ్యులు సనావుల్లా,సేవాసమితి అధ్యక్షులు రాజు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో మహిళలు రాణిస్తూ ఉన్నారని, బాల్యం నుండి చదువుతో పాటు క్రీడల్లో కూడా వారికి తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహం అందిస్తే ప్రపంచ దిగ్గజాలు గా పేరు, ప్రతిష్టలు సంపాదిస్తారని ఈ ప్రపంచ కప్ క్రికెట్ మహిళా టీమ్ ఇండియా నిరూపించిందని తెలిపారు. ఈ జట్టులో ప్రత్యేకంగా నిలిచిన మన కడప జిల్లా పులివెందుల ముద్దు బిడ్డ శ్రీ చరణికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. చరణిని ప్రోత్సహించిన మామయ్య కిషోర్ కుమార్ రెడ్డి, తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. 47 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ కు తెరదించిన ఈ విజయం 1983,2011 ప్రపంచ కప్ విజయాల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ అధికారులు శ్రీనిత, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పుత్రుడు 'సంపత్‌కుమార్' : ఆచార్య బెల్లంకొండ రాజ శేఖర్

**వైవియు. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ నివసించిన బంగళా స్థలాన్ని బ్రౌన్ స్మారక గ్రంథాలయ ఏర్పాటుకు ఇస్తానని సి.ఆర్.కృష్ణస్వామి ఇచ్చిన మాటను నిలబెట్టిన ఆదర్శపుత్రుడు సి.కె.సంపత్ కుమార్ అని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయ స్థలదాత సి.కె.సంపత్ కుమార్ 85వ జయంతి మరియు స్మారకోపన్యాసం సోమవారం నిర్వహించారు. తొలుత అతిథులంతా కలసి స్థలదాత సి.కె.సంపత్ కుమార్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ మనిషి తన జీవితంలో స్వార్థాన్ని వదిలిపెట్టి పరుల కోసం ఉపకారిగా పనులు చేస్తే చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోతారని, ఆ కోవకు చెందిన వ్యక్తే సంపత్ కుమార్ అని అన్నారు. సంపత్ కుమార్ గ్రంథాలయ నిర్మాణానికి 20 సెంట్ల స్థలమివ్వడమే కాక, సి.పి.బ్రౌన్ మెమోరియల్ ట్రస్టుకు అధ్యక్షులుగా సేవలందించి, సంస్థ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. గ్రంథాలయ నిర్మాణానికి కావలసిన నిధులను సేకరించడం కోసం డా? జానమద్ది హనుమచ్ఛాస్త్రితో కలసి అనేక ప్రాంతాలు తిరిగి తోడ్పాటు నందించారన్నారు. అందుకు కృతజ్ఞతగా సి.కె.సంపత్ కుమార్ జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించేలా చర్యలు చేపట్టి, ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఆ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విశిష్ట అతిథి, యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ మాట్లాడుతూ మద్రాసు రాజధానిగా ఉన్నప్పుడు తెలుగువారంతా వ్యాపారం, విద్య, ఇతర అవసరాల నిమిత్తం మద్రాసుకు వెళ్ళే రోజుల్లో మద్రాసు నుంచి కడపలో నివాసం ఉండటానికి వచ్చిన ఘనత సంపత్ కుమార్ తండ్రి కృష్ణస్వామికి దక్కుతుందన్నారు. 1976లో ఆచార్య జి.ఎన్.రెడ్డి, బంగోరె, ఆరుద్ర, ఆచార్య కేతు విశ్వనాథ రెడ్డి కలసి బ్రౌన్ నివసించిన బంగళా శిథిలాలను గుర్తించి, ఆ స్థానంలో బ్రౌన్ స్మారక గ్రంథాలయం ఏర్పాటు చేయాలని అప్పటి కలెక్టర్ డా? పి.ఎల్.సంజీవరెడ్డిని కోరడంతో దాని నిర్మాణానికి బీజం పడిందన్నారు. సభాధ్యక్షులు, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ సంపత్ కుమార్ కుమార్తె సి.ఎస్.సుప్రజ మరో 5 సెంట్లు గ్రంథాలయానికి బహూకరించడం ఆ




కుటుంబానికి ఉన్న దాతృత్వ గుణానికి ప్రతీక అన్నారు. విప్లవకవిగా శ్రీశ్రీ అందించిన సాహిత్యం యువతలో చైతన్యాన్ని నింపేలా ఉంటుందన్నారు. ప్రధానవక్త, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాచ్య పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య పి.సి.వెంకటేశ్వర్లు 'శ్రీశ్రీ వచన సాహిత్యం' అనే అంశంపై ప్రసంగిస్తూ శ్రీశ్రీ సాహిత్యమంటే మహాప్రస్థానం, మరో ప్రస్థానం, సిప్రాలి, ఖడ్గసృష్టి మాత్రమే కాదని, వచన సాహిత్యంలో కూడా శ్రీశ్రీ విశిష్టత స్పష్టమవుతుందన్నారు. శ్రీశ్రీ రచించిన 'పరిణయ రహస్యం' అనే నవలికను, పలు నాటికలను, కథలను ఉదాహరించి సమాజపు పోకడను శ్రీశ్రీ ఆవిష్కరించిన తీరును వివరించారు. అనంతరం అతిథులు వక్త ఆచార్య పి.సి.వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని సహాయ పరిశోధకులు డా? భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, డా? చింతకుంట శివారెడ్డి సమన్వయం చేశారు. కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, నాగరాజు, ఎస్‌కెఆర్, ఎస్‌కెఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, జి.హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, మౌనిక, సిబ్బంది, శ్యామసుందర్ రెడ్డి, కె.రాజారెడ్డి, కరీముల్లా, కొత్తపల్లి రామాంజనేయులు, వెంకటేశ్, సుబ్బరాయుడు, జయరామిరెడ్డి, ఎస్.ఎండి. బాషా తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో చేరిన బీసీ యువత

**కడప టౌన్,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ రాయలసీమ జోన్ 1 కో-కన్వీనర్ పండ్రా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం కడప జిల్లా జనసేన పార్టీ కో-ఆర్డినేటర్, నగర ఇన్చార్జ్ సుంకర శ్రీనివాస్, కడప జనసేన పార్టీ నాయకులు తుంగా రమణయ్యల సమక్షంలో కడప బీసీ నేత సంఘుపట్నం నవీన్ కుమార్ అతని అనుచర గణం దాదాపు 50 మంది జనసేన పార్టీలో చేరడం వారిని జనసేన పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి ఈరోజు కడప నగరంలోనీ 32వ డివిజన్లో అధిక సంఖ్యలో బీసీ యువత పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ శాఖల ద్వారా చేస్తున్నటువంటి మంచి పనులను అభివృద్ధి కార్యక్రమాలను మీ పరిధిలోని ప్రజలకు వివరించి మరింత మంది జనసేన పార్టీ వైపు ఆకర్షితులు అయ్యే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. జనసేన నాయకులు తుంగా రమణయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసే రాజకీయ వేదిక జనసేన పార్టీ మాత్రమేనని అందుకు ప్రత్యక్ష నిదర్శనం ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ అన్నారు. బడుగు బలహీన వర్గాల వారు దృష్టిలో పెట్టుకొని ఆయన ఆశయ సాధన లక్ష్యం కోసం జనసేన పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. 32వ డివిజన్ బీసీ నేత సంఘుపట్నం నవీన్ కుమార్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను 2014 నుంచి గమనిస్తూ వస్తున్నామని ప్రజల పట్ల ప్రజా సమస్యల పైన



ఆయన చేసిన అనేక పోరాటాలు మాలో స్ఫూర్తిని ఇచ్చాయని తెలిపారు. డిప్యూటీ సీఎంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేస్తున్నటువంటి కృషి ముఖ్యంగా అరకు లాంటి ప్రాంతాల్లో కూడా ఆయన పర్యటించి వారి కష్టసుఖాలు తెలుసుకున్న కార్యక్రమాలు నచ్చి మా బృందం జనసేన నాయకులు పండ్రా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో సుంకర శ్రీనివాస్, తుంగా రమణయ్యల సమక్షంలో జనసేన పార్టీలో చేరమన్నారు. హర్ష, సందీప్, చరణ్, వేణు, సతీష్, జగన్, హరి, మల్లికార్జున, సుబ్బరాయుడు, జైపాల్, హరి, సాయి, జియోన్, ఓబులేష్, వీరేంద్ర, విష్ణువర్ధన్, బన్నీ, పాండురంగడు, మధు, రాజు, గంగాధర్, నాయక్, వంశీ, పవన్ కుమార్, గిరి, మహిధర్, బ్రహ్మయ్య పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ పత్తి విస్సు, జనసేన నాయకులు అబ్బన్న గారి రాజగోపాల్, మాలే శివ, బోరెడ్డి నాగేంద్ర, పోలాదాసు నాగరాజు, అతికారి నాగేంద్ర, సాయికృష్ణ ఆచారి, సుధీర్ నాయక్ పాల్గొన్నారు.

# భారత మహిళల చారిత్రక విజయం



పులివెందుల, మేజర్‌న్యూస్: భారత మహిళల క్రికెట్ జట్టు ఐసీసీ వన్డే ప్రపంచ కప్ (2025) ను తొలిసారిగా కైవసం చేసుకుంది అనిఫైనల్లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించింది అని దళిత ఫెడరేషన్ ఆఫ్ జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూభారత్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించడంలో దక్షిణాఫ్రికా విఫలమైంది అన్నారు. దీప్తి శర్మ అద్భుతమైన ఆల్‌రౌండ్ ప్రదర్శన (బ్యాటింగ్‌లో అర్ధసెంచరీ, బౌలింగ్‌లో 5 వికెట్లు) తో జట్టు విజయానికి కీలకంగా నిలిచింది అన్నారు. ఈ విజయంతో, భారత మహిళల క్రికెట్ చరిత్రలో సువర్ణాధ్యాయం లిఖించబడింది అన్నారు. విద్యార్థినిలు వీరిని ఆదర్శంగా తీసుకొని క్రీడలలో ముందుకు వెళ్లాలన్నారు.

# శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చెన్నూరు మేజర్ న్యూస్:**

చెన్నూరు మండలం శివాలపల్లి జింకల వంక ప్రక్కన వలసిన శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామి( ఉరుకుంద వీరన్న స్వామి) ఆలయంలో కార్తీక2వ సోమవారం ప్రత్యేక అభిషేక పూజలు పూల అలంకరణ నిర్వహించారు. పుష్పగిరి,కాశీ విశ్వనాథ ఆలయాన్ని సందర్శించే భక్తులు శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు పొట్టి పాటి ప్రతాప్ రెడ్డి ఆలయాన్ని సందర్శించే భక్తులకు తీర్థప్రసాదపాటు అల్పాహార ప్రసాద వితరణ నిర్వహించారు. వల్లూరు నుంచి వెంకటేశాపురం శివాలపల్లి గ్రామం మీదుగా పుష్పగిరి ఆలయాలు సందర్శించే భక్తులు శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుంటున్నారు. చెన్నూరు.ఉప్పరపల్లె గోపవరం నుంచి వచ్చేభక్తుల కోసం ఆలయం వద్ద నిర్వాహకులు ప్రతాప్ రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## స్వచ్ఛందంగా సరస్వతి విద్యా మందిరం అభివృద్ధికి విరాళాలు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందులలోని శ్రీ సరస్వతీ విద్యామందిరం పాఠశాల యందు ఈరోజు జరిగిన ప్రార్థనలో పాఠశాల సమితి అధ్యక్షులు డి.రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు అమెరికాలో ఉంటున్న వారి బంధువులు అయినటువంటి బి.ఈశ్వరమ్మ 50వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగినది. ఈ విరాళం డి.రామచంద్రరెడ్డి పాఠశాల ప్రబంధకారిణి సభ్యులకు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా రిటైర్డ్ టీచర్ పి.వెంకటరామిరెడ్డి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు సక్రమమైన మార్గంలో రావాలంటే కేవలం ఉపాధ్యాయులే కాక తల్లిదండ్రులు పాత్ర కూడా ముఖ్యమని అన్నారు. అలాగే రిటైర్డ్ టీచర్ ఏ.మురళి నాథ్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన విద్యా సహాయం తన వంతుగా అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి సభ్యులు, ప్రబంధకారిణి సభ్యులు పాల్గొన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.సరిత అన్నారు.

## బుగ్గవంక ప్రాజెక్ట్ సందర్శించిన బ్రహ్మకుమారీలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కార్తీక మాసము, 2వ కార్తీక సోమవారము పర్వదిన సందర్భంగా ఆంధ్ర- కర్ణాటక సబ్ జోన్ అదనపు ఇన్ ఛార్జ్ సీనియర్ రాజయోగిని బీ.కే. గీత దీది ఆధ్వర్యంలో కడప ఓం శాంతి నగర్ సేవా కేంద్రం, బ్రహ్మకుమారీస్ వారు సోమవారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఆత్మిక పిక్నిక్ (వనభోజనం) బుగ్గవంక డామ్ దగ్గర మామిడి తోటలో జరిగినది. పిక్నిక్ లో ఈ క్రింది అంశాలు నిర్వహించారు. ఆత్మిక ఆటలు, ఆత్మిక పాటలు, ఆత్మిక రాస్,ప్రకృతికి మనసా సేవ,యోగానుభూతి ,ఆత్మిక క్విజ్,గ్రూప్ డిస్కర్షన్ ,ఆత్మిక,భౌతిక ఎక్సర్సైజ్, విదేహి వాక్ ,ఆత్మిక దృష్టి అభ్యాసం (ఎదిరెదురుగ కూర్చొని) స్వమానక్షరి, టన్నెల్ ఆఫ్ బ్లెస్సింగ్స్ (ఆశీర్వాదాల సొరంగం): ఆక్టివిటీ, బలహీనతల అంతిమ ఆహుతి హెూమం, విశేష బ్రహ్మ భోజనం, అనుభవాలు పంచుకోవడం ,డామ్ దర్శనం,100 మంది ఉత్సాహ, ఉల్లాసంగా పాల్గొన్నారు. మధ్యాహ్నం వనభోజన కార్యక్రమం జరిగినది. చివరిగా బుగ్గవంక డామ్ సందర్శన ఈ కార్యక్రమం బ్రహ్మ కుమారి అక్కయ్యలు బీకే ఈశ్వరి, నందిని, ప్రదీప, కావ్య నిర్వహించారు. ముకుంద స్వామి, సుధాకర్ రెడ్డిలు పాల్గొన్నారు. బ్రహ్మవత్సలు, ఇతరులు 100 మంది పాల్గొన్నారు.

## స్వరాజ్య నగర్, సంజీవ నగర్‌లో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్వరాజ్య నగర్, సంజీవ నగర్ ప్రాంతాల్లో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. సోమవారం వారు ఈ విషయమై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గంగయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ స్వరాజ్య నగర్, సంజీవ నగర్, ప్రాంతాలలో నివసించు మాల మాదిగల శ్మశాన వాటిక లేక పోవడం వలన, చనిపోయిన వారిని ఎక్కడ సమాధి చేయాలో తెలియని ఇబ్బందికర పరిస్థితులు వున్నాయని వివరించారు. సదరు ప్రాంతంలో ఇన్ని వేల మంది నివసిస్తున్న జనాభాకు స్మశాన వాటిక లేనందువలన పరిస్థితి దారుణంగా వుందని తెలిపారు. కావున తహశీల్దార్ స్పందించి స్మశాన వాటిక సంబంధించిన స్థలము చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు చలపతిరావు, ప్రజా సంఘాల నాయకులు చంద్రబాబు, పూర్ణచంద్ర, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంకుశ పాలనకు నిదర్శనమే మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ

**..వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపురెడ్డి,మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ భూమయ్యగారిపల్లి,మీదిపెంట్ల కోట, బెస్తవారిపల్లి, కొట్టాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం**



**వేముల, మేజర్‌న్యూస్:** నిరంకుశ పాలనకు నిదర్శనమే మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ అని, పేదలకు వైద్య విద్యను అందించాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలు తెచ్చారు అని,కాని ఈ కూటమి ప్రభుత్వం పేద ప్రజలు వైద్యవిద్య అందకుండా దూరం చేస్తుందని, వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపురెడ్డి, వేముల మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ అన్నారు.వేముల మండలం లోని స్థానిక భూమయ్యగారిపల్లి, మీదిపెంట్ల కోట, బెస్తవారిపల్లి, కణం కింద కొట్టాలలో సోమవారం సాయంకాలం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మధ్య తరగతి కుటుంబాలకు ఉచిత వైద్యం అందించే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను,కూటమి ప్రభుత్వం ప్రజలకు దూరం చేస్తుంది అని,ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లు ప్రైవేట్ పరం కాకుండా సంతకాలతో అడ్డుకుంటామని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమంను చేపట్టామన్నారు. వైఎస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమంను చేపట్టామన్నారు.రాష్ట్రం లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాలలో భాగం గా ఇంటింటికి తిరుగుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ సంతకాలను సేకరిస్తున్నాం అని, కూటమి ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రంలోనీ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల ఉన్నతి కోసం మన వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలా కొత్తగా 17 మెడికల్ కాలేజీలను నిర్మాణానికి పూనుకుందన్నారు. వీటిలో 7 పూర్తి అయ్యాయని, రాష్ట్రంలో అభివృద్ధే జరగలేదంటూ కూటమి నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ కింద అందించే సేవలు బంద్ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ జరగకుండా ఆపేందుకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని తమ అధినేత వైఎస్ జగన్మోహన రెడ్డి చేపట్టారన్నారు.అందులో భాగం గా సంతకాల సేకరణ చేపట్టాం అని వారు అన్నారు,అన్ని గ్రామాలలో ప్రజలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం ను విజయవంతం చేస్తున్నారు అని ,ముందుగా ఆయా గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం ను చేపట్టారు.ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఓబుల్ రెడ్డి శ్రీ రామిరెడ్డి,వైస్ ఎంపీపీ మల్ రెడ్డి, ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,సర్పంచ్ ,వెంకట రమి రెడ్డి,వర్ర లక్ష్మీ రెడ్డి,మల్లిఖార్జున రెడ్డి,సర్పంచ్ నారాయణ స్వామి,మాజీ సర్పంచ్ వెంకట కృష్ణారెడ్డి,వెంకట రామిరెడ్డి,వేమయ్య,శ్రవణ్ కుమార్ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,మల్లారెడ్డి,ప్రతాప్ రెడ్డి,దివాకర్ రెడ్డి,రాజారెడ్డి,భాస్కర్ రెడ్డి,వంశీధర్ రెడ్డి,సురేంద్ర రెడ్డి,రాఘవ రెడ్డి,భూమయ్య గారి పల్లి మధు రెడ్డి,ఎద్దుల విజయ భాస్కర్ రెడ్డి,రాజారెడ్డి, ముస్కిన్ వల్లి, రమేష్ రెడ్డి,సుభాష్ రెడ్డి,యువజన విభాగం కార్యనిర్వహక సభ్యులు చల్లా సునీల్ కుమార్,సాయి, రెడ్డెయ్య, మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పులివెందుల మెడికల్ కాలేజీని ప్రభుత్వ రంగంలోనే నిర్వహించాలి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పి-ఫోర్ పథకంతో ప్రజలను ధనవంతులను చేస్తానన్న ముఖ్యమంత్రి పిపిపి విధానంతో ప్రజలను బిచ్చగాళ్లను చేయాలని చూస్తే ఊరుకోం ప్రజా ఆరోగ్యాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్న చంద్రబాబు పిపిపి విధానాన్ని విరమించుకోకపోతే ప్రజా ఉద్యమం తప్పదు ఏ ఐ ఎస్ ఏ పులివెందుల ఏరియా కార్యదర్శి దినేష్ కుమార్ పేర్కొన్నారు. పులివెందుల మెడికల్ కాలేజీని ప్రైవేటుపరం చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పులివెందుల మెడికల్ కాలేజీ వద్ద నిరసన తెలిపిన ఏ ఐ ఎస్ ఏ పులివెందుల ఏరియా నాయకులు. అనంతరం ఏ ఐ ఎస్ ఏ పులివెందుల ఏరియా కార్యదర్శి దినేష్ కుమార్ రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలకు సంబంధించి ఏపీ మంత్రివర్గం తీసుకున్న పిపిపి (ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం) నిర్ణయం పేదల ఆరోగ్యాన్ని గాలికి వదిలేయడమేనని అన్నారు. పేదల అభివృద్ధిని కాంక్షిస్తున్నా పి. ఫోర్ పథకం ద్వారా పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నానని పలుకుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల ఆరోగ్యాన్ని ప్రైవేటు చేతుల్లో పెడుతున్నాడని ఆరోపించారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో దాదాపు 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని మొదలుపెట్టారు. అందులో పులివెందుల మెడికల్ కాలేజ్ ఒకటి. పులివెందుల లలోని మెడికల్ కాలేజ్ భవనాలు 90 శాతం పూర్తయి, మెడికల్ కాలేజీలో అవసరమైన ఎక్సరే, సిటీ స్కాన్, ఎమ్మారై లాంటి పరికరాలు దాదాపుగా అమర్చిన తర్వాత ఏరియా హాస్పిటల్ గా ఉన్నప్పుడు 50ఓపి నుంచి మెడికల్ కాలేజీ గా మారిన తర్వాత 500 ఓపి సంఖ్య పెరిగిన తర్వాత కూడా కూటమి ప్రభుత్వం కేవలం రాజకీయ కక్ష సాధింపు ధోరణితో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పులివెందుల మెడికల్ కాలేజీ కి కేటాయించిన 50 ఎంబిబిఎస్ సీట్లు రద్దు చేయమని అక్కడ భవనాలు పూర్తికాలేదు కనీస సౌకర్యాలు లేవు మెడికల్ కాలేజ్ నిర్వహించడం ఏమాత్రం సాధ్యం కాదని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకి లెటర్ రాసి పులివెందుల ప్రాంతంపై తనకున్న వ్యక్తిగత రాజకీయ ప్రతీకార ధోరణి బయటపెట్టారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ కనీసం భవనాలను పరిశీలించకుండా మీడియా సమావేశంలో భవనాలే లేవు నిర్వహించడం ఎలా అని మాట్లాడ్డం ఇది ముమ్మాటికి కూటమి ప్రభుత్వానికి పులివెందుల ప్రాంత ప్రజల పైన పైన ఉన్న రాజకీయ వివక్షనేనని అర్థమవుతుంది. మెడికల్ కాలేజీ అందుబాటులోకి రావడం ద్వారా ఆల్ ఇండియా ర్యాంకులు కలిగిన మెరిట్ విద్యార్థులు వివిధ రాష్ట్రాల నుంచి అనేకమంది మంది పేద విద్యార్థులు నాణ్యమైన వైద్య విద్య అభ్యసించే అవకాశం ఉంటుంది. అదేవిధంగా సత్యసాయి జిల్లాలోని కొంత ప్రాంతానికి అనంతపురం జిల్లాలోని కొంత ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు త్వరితగతిన అందే అవకాశం ఉంటుంది ఇప్పటికైనా అపోలో సంస్థకి దారాదత్తంగా మెడికల్ కాలేజీని ప్రైవేటుపరం చేసే చర్యలు మానుకొని రాష్ట్ర ప్రభుత్వం రాబోయే విద్యా సంవత్సరం నుంచి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కేటాయించిన సీట్లను కొనసాగిస్తూ ప్రభుత్వ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజ్ ని అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు

# బీసీలపై కూటమి ప్రభుత్వం కుట్రలు మానుకోవాలి




**ఖాజీపేట మేజర్‌న్యూస్:** బీసీ నాయకులపై కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలు మానుకోవాలని వైసీపీ బీసీసెల్ జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్ అన్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ ఆయన సోదరుడు రాము పై ప్రభుత్వం అక్రమ అరెస్ట్ చేసిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.బత్తల సుబ్బరాయుడు యాదవ్ మాట్లాడుతూ, “గతంలో అగ్రిగోల్డ్ భూముల వివాదంలో జోగి రమేష్ కుమారుడిని జైలుకు పంపి కూటమి ప్రభుత్వం ఆనందం పొందింది. ఇప్పుడు అదే విధంగా కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ ను ఇరికించడం బీసీ వర్గాలపై కక్ష సాధింపే” అన్నారు.మాజీ మంత్రి జోగి రమేష్ ను విచారణ పేరుతో అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని వ్యాఖ్యానించారు. దేవాలయాల్లో సదుపాయాలు లేక భక్తులు ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం దేవాలయాల వద్ద కనీస వసతులు కూడా ఏర్పాటు చేయలేకపోతోంది” అని ఆయన విమర్శించారు.రానున్న రోజుల్లో బీసీ సామాజిక వర్గ ప్రజలు కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. “కల్తీ మద్యం కేసును సిబిఐకి అప్పగించి సమగ్ర విచారణ జరిపించాలని జోగి రమేష్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా, దీనికి ప్రతీకారంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య” అని బత్తల సుబ్బరాయుడు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు

# ఆటలతోనే ఆరోగ్యం వికసిస్తుంది

## ఎస్పై శ్రీనివాస రెడ్డి




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నారాయణ పాఠశాలలో జరుగుతున్న ఎన్పిఎల్ ను క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.సోమవారం ఈ సందర్భంగా పిల్లల్లో మానసిక ఒత్తిడిని తగ్గించడానికి క్రీడలు అవసరం. ఆటలద్వారా ధృడమైన శరీరం వస్తుంది. అందులానే ధృడమైన మనసు ఉంటుందన్నారు. ఆటల ద్వారా ఆరోగ్యం, మనోధైర్యం చేకూరుతుంది. గెలుపు ఓటము లు ఆటల్లోనే కాదు మనిషి జీవితంలో సర్వసాధారణంగా గెలిచినప్పుడు సంతోషించడం, ఓడినప్పుడు కృంగిపోవడం జరుగుతుంది. ఫలితం ఏదైనా సహృదయతతో స్వీకరించే శక్తిని అలవరచుకోవాలి. చదువుతో పాటు విద్యార్థులను ఆటలకు ప్రాధాన్యం కాల్భంచాలని కోరారు. అనంతరం పాఠశాల ఏజీఎం హోరేష్ బసవరాజు మాట్లాడుతూ ఆటలు పిల్లల్లో ఐక్యతను పెంచుతాయి. ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించే లక్షణ్యాన్ని అలవరచు కుంటారన్నారు. జీవితానికి కావలసిన ధైర్యాన్నిస్తాయి. పాఠశాల కేవలం చదువునే కాక విద్యార్థుల బహుముఖ ప్రజ్ఞా శాలుగా తీర్చి దిద్దడంలో ప్రధాన భూమికను పోషిస్తుంది. సమాజానికి కావలసిన మంచి వ్యక్తులుగా, శక్తులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాధిక రాజన్, డీన్ సుమన్, సి ఓ ఇన్చార్జి పి వెంకటేశ్వర్లు, ఏవో రెడ్డయ్య రెడ్డి, పాఠశాలల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని జయప్రదం చేశారు.

# డీఎస్సీకి ఎంపికైన సచివాలయ ఉద్యోగులను తక్షణం రిలీవ్ చేయాలి

## జిల్లా కలెక్టర్‌కు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ వినతి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సోమవారం సాయంత్రం కడప లోని జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.విశ్వే శ్వర నాయుడును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలువురు గ్రామ సచివాలయాలలో పంచాయితీ కార్యదర్శులుగా, వార్డ్ వెల్ఫేర్ అధికారులుగా పనిచేస్తూ మెగా డీఎస్సీ-2025 లో ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికయ్యారన్నారు. వారు ఉపాధ్యాయులుగా నియామకం పొంది నెల రోజులైనప్పటికీ సంబంధిత అధికారులు రిలీవింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మెగా డీఎస్సీలో ఎంపికైన సచివాలయ ఉద్యోగులు ఉపాధ్యాయ నియామక పరీక్ష రాయకమునుపే నిబంధనల మేరకు సంబంధిత శాఖధిపతికి అనుమతి కొరకు దరఖాస్తు చేసుకుని, వారి అనుమతి పొందిన తర్వాతనే మెగా డీఎస్సీ పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు. మెగా డీఎస్సీలో ర్యాంకులు సాధించి ఉపాధ్యా యులుగా ఎంపికయ్యారన్నారు. ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం 2025 అక్టోబర్ 3 వ తేదీ నుండి 10వ తేదీ వరకు 8 రోజులపాటు శిక్షణ కూడా నిర్వహించిందని పేర్కొన్నారు. శిక్షణకు హాజరయ్యే సందర్భంలో కూడా వారు పనిచేస్తున్న సచివాలయ పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికా రికి అక్టోబర్ 2వ తేదీ తమను రిలీవ్ చేయాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించారన్నారు. ఎంపీడీవోల ద్వారా కవరింగ్ లెటర్స్ తీసుకొని జిల్లా పంచాయతీ అధికారికి ఇచ్చారన్నారు. అయితే జిల్లా పంచాయతీ అధికారి జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకొని వెళ్లి, వారి ఆదేశాల మేరకు రిలీవింగ్ ఆర్డర్స్ ఇస్తామని చెప్పారని తెలిపారు. కానీ ఇంతవరకు దానిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.దీంతో రిలీవింగ్ ఉత్తర్వులు రానందువల్ల గతంలో వారు పని చేసిన మండల కార్యాలయ అధికారులు అక్టోబర్ నెలకు సంబంధించి ఎన్ని రోజులకు జీతభత్యం చెల్లించవలెనో స్పష్టంగా తెలియదని పేర్కొంటూ వారు పనిచేసిన కాలానికి జీతాలు చెల్లించలేదన్నారు.అలాగే కొంతమందికి అరియర్ బిల్స్ కూడా పెండింగ్లో ఉన్నవని తెలియజేశారు. దీంతో సచివాలయ ఉద్యోగులుగా పనిచేస్తూ డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వీరి సమస్యను తక్షణం పరిష్కరించేందుకు, వారికి రిలీవ్ ఉత్తర్వులు ఇప్పించేందుకు జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. .

# మానవ సేవే మాధవ సేవ

## ప్రేమాలయంలో - కోటిరెడ్డి కళాశాల విద్యార్థినుల సేవ




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కడప కోటిరెడ్డి మహిళా కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్-2 ప్రత్యేక శిబిరం మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. శచీదేవి ఆధ్వర్యంలో విద్యార్థినులైన వాలంటీర్లు జిల్లా పరిషత్ సమీపంలోని ప్రేమాలయ నిరాశ్రయుల వసతిగృహాన్ని సందర్శించి సేవా కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భంగా వసతి గృహంలోని వృద్ధులు, నిరాశ్రయులకు వంట సరుకులు, బెడ్‌షీట్లు, తువాలు వంటి అవసరమైన వస్తువులను అందజేశారు. విద్యార్థినులు వారితో స్నేహ పూర్వకంగా ముచ్చటించి వారి జీవిత విశేషాలను తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయానికి స్వయంగా భోజనం వడ్డించి అనంతరం వసతిగృహాన్ని శు భ్రపరిచారు, ఈ సందర్భంగా వసతిగృహ నిర్వాహకుడు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు మదర్ తెరిసాను ఆదర్శంగా తీసుకొని సేవా గుణాన్ని అలవర్చుకోవాలని విద్యార్థినులకు సూచించారు. జీవితంలో ప్రత్యేక రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వృద్ధుల ఆశీర్వా దాలు, దేవుని కృప లభిస్తాయని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాష, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. శచీదేవి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు..

# ప్రతిభకు, పట్టుదలకు నిదర్శనం

## విశ్వ విజేతలుగా నిలిచిన భారత మహిళల క్రికెట్ జట్టుకు అభినందనలు తెలియజేసిన చిత్తగిరి ప్రణీత్ రెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** భారత మహిళల క్రికెట్ జట్టు ఐసీసీ మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 గెలుచుకోవడం పట్ల వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీగా చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.దశాబ్దాల నిరీక్షణకు ముగింపు పలికి, అద్భుతమైన పోరాట స్ఫూర్తితో విశ్వ విజేతలుగా నిలిచిన భారత మహిళా జట్టుకు మరియు శిక్షక బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ విజయం ప్రతి భారతీయ యువతికి గొప్ప ప్రేరణగా నిలుస్తుంది.ఈ చారిత్రక విజయంలో తెలుగు నేల నుంచి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారిణులు చూపిన అసాధారణ ప్రతిభ మనందరికీ గర్వకారణం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మన తెలుగు మహిళలు జట్టు విజయానికి చేసిన కృషి చిరస్మరణీయం. వారి అంకితభావం, క్రీడా నైపుణ్యం లక్షలాది మందికి ఆదర్శప్రాయం.మన యువత ముఖ్యంగా యువతులు, ఈ క్రీడాకారిణుల ను మార్గదర్శకులుగా తీసుకోవాలి. క్రీడల్లోనే కాక, ఏ రంగంలోనైనా పట్టుదల, ఆత్మవిశ్వాసంతో కృషి చేస్తే అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని వీరు నిరూపించారు. మన క్రీడాకారులు విజయం సాధించాలనే సంక ల్పంతో కూడిన నవ భారతదేశానికి నిదర్శనం. యువత భవిష్యత్తులో అన్ని రంగాలలోనూ సత్తా చాటి, మన భారతదేశాన్ని విజయ పథంలో మరింత ముందుకు నడిపించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.?భారత మహిళల జట్టు మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు గిరి ప్రణీత్ రెడ్డి పేర్కొన్నారు.

# వర్షానికి దెబ్బతిన్న వేరుశనగ,మినుము పంటలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి

కమలాపురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంచన్న గారి పల్లి గ్రామం లో పంట పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి ఎం.సర స్వతి. వేరుశనగ మినుము పంటలు వర్షానికి బాగా దెబ్బతిన్నాయని రైతులు తెలియజేయగా వేరుసెనగ మినుము పొలాలను మండల వ్యవసాయ అధికారి సందర్శించడం జరిగినది. పొలంలోని నీటిని తొలగించి ఇమిడాక్లోప్రిడ్ 60 ఎం.ఎల్ మరియు సేఫ్ 400 గ్రామ్స్ మరియు 19.19.19 ఒక కేజీ ఒక ఎకరాకు కలిపి మినుము పంటలో పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. మినుము శనగ పంటలను సాగు చేసే రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. టెబుకెనాజోల్ ఒక గ్రాము ఒక కేజీకి లేదా విటా వాక్స్ పవర్ 1.5 గ్రాములు ఒక కేజీ విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకో వాలని తెలిపారు. వేరుశెనగ సాగు చేసే రైతులు పూత దశలు లేదా 40 రోజు ల పంటదశలో తప్పనిసరిగా జిప్సం ఒక ఎకరాకి 200 కేజీల చొప్పున వాడి నట్లయితే గింజ నాణ్యత పరిమాణము బాగుంటుందని రైతులకు తెలియ జేశారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రతి మంగళ బుధవారాలలో జరుగు తుందని కావున రైతులు ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై, రబి పంట కాలంలో సాగు చేసే మినుము శనగ మరియు ఇతర పంటల ను గూర్చి, వ్యవసాయ శాఖ మరియు ఇతర అనుసంధాన శాఖల యొక్క స్కీములను



గూర్చి తెలుసుకొనవచ్చునని తెలియజేశారు.

**శనగ విత్తనాల పంపిణీ :** సంబటూరు రైతు సేవ కేంద్ర పరిధిలో పర్యవేక్షించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. రైతులు తప్పనిసరిగా మొలకశాతాన్ని గమనించిన తరువాతనే పొలంలో విత్తుకోవాలని తెలిపారు. కమలాపురం లోని అగ్రి ల్యాబ్ నందు రైతులకు ఉచితంగా మొలక శాతం పరీక్షను చేస్తారని కావున రైతులు విత్తన పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వెంటనే ఆపాలి

## వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు నారాయణ

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జీవో నెంబర్ 290ని రద్దు చేస్తూ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను ఆపాలని కోరుతూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు కార్యదర్శి అంజి ఆధ్వర్యంలో సోమవారం కడప కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమానికి వివిధ పార్టీల, విద్యార్థి,యువజన సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయం వరకు విద్యను కాషాయకరణ చేసే విధంగా అడుగులు వేస్తుందని, రాష్ట్రంలో అనేక మంది విద్యార్థులు లక్షల రూపాయలు వెచ్చించి కష్టపడి నీట్ కోచింగ్ తీసుకుంటున్నారని అయితే ఎంబిబిఎస్ విద్యను దూరం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పడితే ప్రభుత్వ కూడా ఆసుపత్రులు ఏర్పడతాయని, తద్వారా అనేక మంది ప్రజలకు ఉచిత వైద్యం అందుతుందన్నారు. విద్యార్థులు పోరాటాలు నిర్వహించి ప్రభుత్వ వైద్య కళాశాలను సాధించే విధంగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వల్ల బి కేటగిరీలో సిటు వచ్చిన విద్యార్థి దాదాపు 13 నుంచి 15 లక్షల వరకు ఫీజు చెల్లించాల్సి వస్తుంది అన్నారు. రాబోవు రోజుల్లో పేద మధ్యతరగతి బడుగు బలహీనవర్గాల పిల్లలకు ఎంబిబి ఎస్ చదవడం చాలా కష్టం అవుతుందని పేర్కొన్నారు. మెడికల్ కళాశాలలు నడపడంభారమై వైద్యవిద్య కుంటు పడుతుందన్నారు. ప్రైవేట్ వ్యక్తులకు పెట్టుబడిదారులకు లాభం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో దేశంలో పేద విద్యార్థులకు మెడికల్ షీట్లు రావడం చాలా కష్టం అవుతుందని అన్నారు. 17 మెడికల్ కళాశాలలో నాలుకళాశాలనో ప్రైవేట్ పరం అందులో




పులివెందుల నంద్యాల పెనుగొండ మదనపల్లి కళాశాలలో ప్రైవేట్ పరం చేస్తూ రాయలసీమ విద్యార్థులకు విద్యా వైద్యం అందకుండా చేయడం దారుణం అన్నారు.రెండు దశలలో ఉత్తరాంధ్ర లేదా ప్రకాశం జిల్లాలో మార్కాపురం కళాశాల ప్రైవేటుపరం చేసే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ప్రజలు విద్యార్థులు యువకులు దీని వ్యతిరేకించాలని కోరారు. 60% ప్రభుత్వం 40% ప్రైవేట్ వ్యక్తులుగా అప్ప చెప్పడం కారణంగా భవిష్యత్తులో పూర్తి ప్రైవేటుపరం అయ్యే ప్రమాదం ఉన్నందున ఈ నిర్ణయం వెన్నకి తీసుకొని ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మెడికల్ కాలేజీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ వాద్ పార్టీ జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఓబయ్య, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, లోక్ సత్తా పార్టీ నాయకులు దేవర కృష్ణ, విద్యార్థి సంఘ నాయకులు శంకర్, రాజేంద్రప్రసాద్, గోపి, నాగేంద్ర, మోహన్, కొండయ్య, ప్రసన్న,ఓబయ్య నాయకులు బాలచంద్ర, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బద్వేలుజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కిల్ కాంపిటేషన్స్




**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేలుజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సోమవారంవిద్యార్థులకుస్కిల్ కాంపిటేషన్ను వొకేషనల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు 9వ మరియు 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఐటీ,ఐటిసిఎస్ విభాగం నుంచి వాసుదేవ రెడ్డి, ఎలక్ట్రానిక్స్ విభాగం నుంచి సునీత్ కుమార్, ఆటోమోటివ్ ట్రేడ్ నుంచి అక్షయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివరించారు వీరి ప్రేరణతో విద్యార్థులు వివిధ నైపుణ్యాలపై అవగాహన పొందుతూ, తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా హెడ్ మాస్టర్ జి. వెంకట సుబ్బారెడ్డి, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఎ. రామయ్య, మరియు ఉపాధ్యాయులు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, ఇ. జకరయ్య, టి. వెంకట సుబ్బయ్య, ఐ. పరిమళ జ్యోతి, ఎం. రామ సుబ్బయ్య, పీ. మస్తాన్ రెడ్డి, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉపాధ్యాయులు, "విద్యార్థులకు ఇలాంటి ప్రత్యక్ష నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు వర్క్ ఎక్స్పీరియెన్స్ ఇవ్వడంతో పాటు, చదువుపై ఆసక్తిని పెంచుతాయి" అని తెలిపారు.కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన హెడ్‌మాస్టర్ జి.వి. సుబ్బారెడ్డి గారు, మరియు ఉపాధ్యాయ బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ రంగం కీలకపాత్ర

### ట్రాన్స్కో పై సమీక్షా సమావేశంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ రంగం కీలకపాత్ర పోషిస్తుందని, సాంకేతిక సవాలను సమర్ధవంతంగా ఎదుర్కొనే విధంగా ట్రాన్స్కో అధికారులు నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం విజయవాడలోని ఏపీ ట్రాన్స్కో విద్యుత్ సౌద కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ పబ్లిక్ అండర్టేకింగ్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన నిర్వహించినటువంటి ఏపీ ట్రాన్స్కో సమీక్ష సమావేశంలో శాసనమండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డి రెడ్డి పాల్గొని వ్యక్తం చేశారు. ట్రాన్స్కో సంస్థ కార్యకలాపాలు విద్యుత్ కంపెనీ వ్యవస్థ సాంకేతిక అభివృద్ధి నిర్వహణ వ్యయాలు ప్రాజెక్టుల పురోగతి మరియు విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించే చర్యలపై విస్తృత చర్చ కొనసాగుగా విద్యుత్ సరఫరా వ్యవస్థలో పారదర్శకత, నాణ్యత మరియు సమర్థత పెంపొందించుకోవడం అవసరమని, రైతులు పరిశ్రమలు మరియు గృహ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించే దిశగా ట్రాన్స్కో అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్కో మేనేజింగ్ డైరెక్టర్, ఇంజనీరింగ్ అధికారులు, మరియు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమికి ఏర్పాట్లు పూర్తి

### గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుదీకర్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో బుధవారంకార్తీక పౌర్ణమి సందర్భంగా చేసే దీపారాధన ఉత్సవానికి అన్ని కార్యక్రమాలు పూర్తి చేసినట్లు, గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి ఈవో రమణాలు తెలిపారు. కార్తీక మాసాల సోమవారాన్ని పురస్కరించుకొని ఉదయాస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు శివ, రుద్రాల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, బిల్వార్చన, భస్మాభిషేకం, తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్టమల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే కార్తీకమాసంలో నిర్వహించు పూజా కార్యక్రమాలను స్వామివారి ఆశీస్సులతో యధావిధిగా భకి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్తీకమాసంలో మహిళలు పెద్ద సంఖ్యలో రావడం జరుగుతుందన్నారు. ఆలయానికి వచ్చు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ నెలలో భక్తులు తెల్లవారుజామున ఆలయాలకు వచ్చి శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తారన్నారు. నదులలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాల వద్ద కార్తీక దీపాలు వెలిగించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్తీక మాసం నెలంతా భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది అన్నారు. ముఖ్యంగా సోమవారాలు పౌర్ణమి రోజులలో భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయానికి చేరుకుని స్వామివారికి అభిషేకాలు శివునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు అన్నారు. ఆలయాల ముందు కార్తీక దీపాలు వెలిగించి తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు. ఈ మాసంలో భక్తులు విశేష పూజలు నిర్వహించి మిట్టమల్లేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్ని ఏర్పాట్లు పోటీ చేసినట్లు ఆయన తెలిపారు. ఆలయానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఆలయ ఈవో రమణ తెలిపారు.

## వై.వి.యూలో మొదలైన శాఖల అధ్యయనం

### శాఖల వారి ప్రగతిని అధ్యయనం చేస్తున్న వి.సి. ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్

**వైవియు, పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ శాఖల వారీ సమీక్షలు సోమవారం మొదలయ్యాయి. సైన్స్ విభాగాలకు మూడు రోజులపాటు జరగనున్న సమీక్షల్లో తొలిరోజు కెమిస్ట్రీ ,ఫిజిక్స్, మ్యాథమెటిక్స్, జియాలజీ విభాగాలను ఆయన సందర్శించారు. ఆయా శాఖల అధిపతులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హరి శాఖలో జరుగుతున్న అభివృద్ధిని గురించి వివరించారు. శాఖలలో విద్యా పరిశోధన పరిపాలనా పరంగా బలాలు, బలహీనతలను గుర్తించి మరింత అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లేందుకు ఒక శాస్త్రీయ అధ్యయనాన్ని వైస్ ఛాన్సలర్ చేస్తున్నారు. కెమిస్ట్రీ శాఖ విభాగాధిపతి ఆచార్య ఎన్ సి గంగిరెడ్డి,ఫిజిక్స్ విభాగాధిపతి ఆచార్య వై.పి వెంకటసుబ్బయ్య,, మ్యాథమెటిక్స్ విభాగాధిపతి ఆచార్య మాధవి, జియాలజీ శాఖ విభాగాధిపతి ఆచార్య సునీత వారి శాఖల్లో జరిగిన పరిశోధనలు, పరిశోధన పత్రాలు, ప్రాజెక్టులు, పేటెంట్లు, విద్యార్థుల ప్రగతి, ఆవిష్కరణలు గురించి విసి ముందు ప్రదర్శించారు. ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ పలు విలువైన సూచనలు చేశారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్, సైన్స్ విభాగ అకాడమిక్ డీన్ ఆచార్య ఏజీ దాము, ఐ క్యు ఏసి సంచాలకులు డాక్టర్ ఎల్ సుబ్రహ్మణ్యం శర్మ పాల్గొన్నారు.

## చిత్రావతి డ్యాం వద్ద గంగమ్మకు జలహారతి ఇచ్చిన హెచ్ ఎల్ సి చైర్మన్ జోగి రెడ్డి

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని పార్లపల్లి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగి రెడ్డి జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. చైర్మన్ జోగిరెడ్డి మాట్లాడుతూ చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో నీరు నిండుకుండల ఉందని ఆయన అన్నారు. రైతులకు సాగునీరు గాని, త్రాగునీరుగాని ఎప్పటికీ అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు. అలాగే నీటిని పూజిస్తూ జలహారతి ఇచ్చి గంగమ్మ కు ప్రార్థనలు చేసి టెంకాయ కొట్టి హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ, వెంకటేశ్వరరావు, వారి సిబ్బంది,లింగాల మండల టిడిపి అధ్యక్షుడు యమ్మనూరు విశ్వనాథరెడ్డి, నియోజకవర్గ నీటి సంఘం అధ్యక్షుడు దేవిరెడ్డి గురివిరెడ్డి రెడ్డి, వివిధ నేటిసంగాల అధ్యక్షులు కొత్తపల్లి,రాజశేఖర్ రెడ్డి, ఆదిశేశులు నాయుడు, వెంకట్రాయుడు, హిమకుంట్ల డిస్ట్రిబ్యూటర్ చైర్మన్



సూర్యశేఖర్ రెడ్డి, చిన్న కుడాల సింగిల్ విండో చైర్మన్ మాధవ రెడ్డి, టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవండి

### - డా.ఎస్ఎఫ్ బాషా




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** యువత రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ప్రముఖ వైద్యుడు డా.ఎస్ఎఫ్ బాషా పిలుపునిచ్చారు. సోమవారం డా.బాషా ఆసుపత్రిలో ఓ పేషెంట్ కీ రక్తం అవసరమైంది, దీంతో స్వచ్ఛందంగా ఓ యువకుడు ముందుకొచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువత గంగాధర్, గతంలో కూడా పలు సార్లు రక్తదానం చేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. యువత ఆదర్శం పట్ల డా.ఎస్ఎఫ్ బాషా అభినందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్తలు మదార్, సమీర్, నాయబ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రాయితీ శనగ విత్తనాలు పంపిణీ

### ఏవో శివరామకృష్ణారెడ్డి



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** గ్రామ రైతుసేవ కేంద్రాల్లో తమ పేర్లు రిజిస్టర్ చేయించుకున్న రైతులందరికీ రాయితీ శనగ విత్తనాలను అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శివరామ కృష్ణారెడ్డి తెలిపారు సోమవారం అర్కట వేముల గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో విత్తనాలను పంపిణీ చేశారు క్వింటాల్ శనగలకు రాయితీ పోనురూ5,850 అందించామన్నారు గ్రేడింగ్ చేసిన నాణ్యమైన శనగ విత్తనాలను రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే రాయితీశనగలు కావలసిన రైతులు రైతు సేవా కేంద్రంలో తమ పేర్లనమోదు చేసుకుంటే విత్తనాలు అందిస్తామన్నారు ఈ పంపిణీ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు డి.వి.రమణ టిడిపి నాయకులు వెంకటసుబ్బన్న నీటి సంఘాల అధ్యక్షులు సుబ్బారెడ్డి రైతులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టాలని చూస్తున్న ఎగ్జిబిషన్ నిర్వహకులు

### వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు మున్సిపల్ ఎగ్జిబిషన్ 2025 గుత్తేదారులు మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టాలని చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. స్థానిక అనీ బిసెంట్ మున్సిపల్ హై స్కూల్ లోని ఎగ్జిబిషన్ ను సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి చెందిన దొరసాని పల్లె వాసి మాడెం సుధాకర్ రెడ్డి రెండు కోట్ల 20 లక్షలకు వేలంపాటలో దక్కించుకున్నారని, 45 రోజులు మున్సిపల్ స్థలంలో ఎగ్జిబిషన్ నిర్వహించారని, కానీ మున్సిపాలిటీకి చెల్లించాల్సిన 90 లక్షల డబ్బులు ఎగరగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని వివరించారు. ఎగ్జిబిషన్ నిర్వహకులతో మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ విషయమై కోర్టు ను ఆశ్రయిస్తే మున్సిపల్ కమిషనర్ టిడిపి నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. మున్సిపాలిటీకి చెల్లించాల్సిన 90 లక్షల రూపాయలు చెల్లించే వరకు మున్సిపల్ కార్యాలయం నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.